Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
12-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 112

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## నిజామాబాద్ మార్కెట్‌కు
# పోటెత్తిన పసుపు

గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదని రైతుల ఆందోళన

500 తగ్గించి కొనుగోలుకు వ్యాపారుల మెలిక

చేసేది లేక ఆమోదించిన రైతులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నిజామాబాద్‌లోని మార్కెట్ యార్డుకు పసుపు పోటెత్తింది. 50 వేల బస్తాలకు పైగా అమ్మకానికి పసుపు రావడంతో రైతులతో మార్కెట్ యార్డ్ మొత్తం సందడిగా మారింది. కనీస మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డ్ ముట్టడించి అక్కడి నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. బస్టాండ్ ఎదుట రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు. దీంతో.. నిన్న పసుపు కొనుగోళ్లు నిలిచిపోయాయి. జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో వ్యాపారులు రైతులతో జరిపిన చర్చల ముగిశాయి. కటాఫ్‌కు 500 ధర తగ్గిస్తే పసుపు యథావిధిగా కొనుగోలు చేస్తామంటూ వ్యాపారులు తేల్చిచెప్పడంతో చేసేదేమీ లేక రైతులు ఒప్పుకున్నారు. దీంతో.. క్వింటాకు 500 ధర తగ్గిస్తూ, క్వింటాల్ పసుపు 9500 రూపాయలకు కొనుగోలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే మార్కెట్ యార్డుకు పసుపు రైతులు పోటెత్తారు.

మిగతా 2లో

## స్వయం ఉపాధికి
# రూ.6 వేల కోట్లు

రాజీవ్ యువ వికాసంపేరుతో కొత్త పథకం:డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు రూ.3 లక్షల ఆర్థిక సాయం



మార్చి 15న నోటిఫికేషన్... అదే రోజు నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంజూరు పత్రాలు

రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మందికిప్రయోజనం..

చాకలి ఐలమ్మ వర్సిటీకి తక్షణమే రూ.115 కోట్లు

హైదరాబాద్: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక పథకాన్ని అమల్లోకి తేనున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. రాజీవ్ యువ వికాసం పేరుతో అమలు చేయనున్న ఈ పథకం కోసం రూ.6వేల కోట్లు కేటాయిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.

## ఆగమైపోతున్న..
# తెలంగాణ రైతన్న

నీళ్లు లేక..కరెంట్ రాక వ్యవసాయం అధోగతి

మరోమారు కాంగ్రెస్‌పై మండిపడ్డ కెటిఆర్



మిగతా 2లో

## నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం

అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు

ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు

మిగతా 2లో



## రైతాంగ సమస్యలే కేంద్రంగా నిలదీయాలి

సీఎం రేవంత్, మంత్రి వర్గం పనితీరు గుడ్డెద్దు చేలో పడినట్టు ఉంది

బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్య

పార్టీ సీనియర్ సభ్యులు 'షాడో కేబినెట్'లా వ్యవహరించాలి

గత ఏడాది కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైంది

ప్రభుత్వ అప్పులు, బడ్జెట్ లెక్కలపై అధ్యయనం చేయాలి

ప్రతి అంశంపై ఆధారాలతో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలి

మిగతా 2లో



## రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట

గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

అత్యాచారాలు చేసి తప్పించుకోవడం కుదరదు

ఆడబిడ్డలకు రక్షణగా శక్తియాప్ తీసుకొచ్చాం

వివేకా హత్య వెనక అసలు కోణం అప్పుడు అర్థం కాలే

తానెప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించను

అసెంబ్లీలో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

- మిగతా 2వ పేజీలో

## మంగళవారం మారిషస్‌లో ప్రధాని నవీన్ రామ్‌గులాంతో మోదీ

భారత్‌కు, గ్లోబల్ సౌత్‌కు మధ్య ఒక వంతెన

భారతదేశ కుటుంబంలో ఒక అంతర్భాగం

ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధానమంత్రి మోదీ స్పష్టీకరణ

మోదీ రెండు రోజుల మారిషస్ పర్యటన ప్రారంభం

మోదీకి ఘన స్వాగతం పలికిన మారిషస్ ప్రభుత్వం

తరలివచ్చిన ప్రధానమంత్రి, మంత్రివర్గం

2లో



# నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా



రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.

# ఆగమైపోతున్న.. తెలంగాణ రైతన్న

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు సరిపడా నీళ్ల లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నా పట్టించుకునే నాథులు లేరని అన్నారు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కేటీఆర్ అన్నారు. అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనం లో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు



మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తళ్లు దుంకాయని కేటీఆర్ గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్ల లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషంగా ఉన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు, కరంటు ఇవ్వరు, విత్తనాలు దొరకవు, ఎరువులు ఉండవు, అన్ని గండాలు దాటుకుని పంటలు పండిస్తే కొనుగోళ్లు ఉండవు అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో పండగలా వ్యవసాయం ఉండే అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతపై కక్షగట్టి వ్యవసాయాన్ని ఆగంపట్టించారని మండిపడ్డారు.

# నిజామాబాద్ మార్కెట్‌కు పోటెత్తిన పసుపు

పసుపు కొనుగోళ్లపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీజన్ ప్రారంభం నుంచి క్వింటాల్‌కు 2 వేలకు పైగా ధర పతనం అయ్యిందని పసుపు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం క్వింటాల్‌కు రూ.18000 వరకు ధర పలుకగా.. ఈసారి రూ. 10వేల లోపు కనీస ధర పలుకుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాణ్యత వంకతో ధరలు తగ్గుతున్నాయని మార్కెట్ చైర్మన్ చెబుతుండటంపై రైతులు తప్పు పట్టారు. వ్యాపారులు, మార్కెట్ కమిటీ అధికారులు కుమ్మక్కయ్యారని రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు. పసుపునకు కనీస మద్దతు ధర చెల్లించాలని, దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజామాబాద్ ప్రధాన బస్టాండ్ వద్ద పసుపు రైతులు మెరుపు ధర్నా చేపట్టారు. వరుసగా రెండోరోజూ మంగళవారం ఆందోళనకు దిగారు. పసుపు బోర్డు వచ్చినా లాభం లేకుండా పోయిందని అన్నారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని, పసుపు బోర్డు పేరుతో దగా చేస్తున్నారని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేంతవరకు ధర్నాను విరమించబోమని మొండికేశారు.నిజామాబాద్ మార్కెట్ యార్డ్ మొత్తం దళారులు, వ్యాపారుల చేతిలో ఉందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి ధరలు నిర్ణయిస్తున్నారని, మార్కెట్లో వచ్చిన పసుపునకు నాణ్యత లేదని వంక చూపుతూ రైతును నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుకు పసుపు తీసుకొచ్చి వారం రోజులు గడుస్తున్నా కూడా పసుపు కొనడం లేదని ఆరోపించారు. దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన రేటుకు పసుపు విక్రయించి కన్నీటితో తిరిగి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులో వందల కుప్పల పసుపు ఉన్నప్పటికీ కేవలం ఒకటి, రెండు కుప్పలను పరిశీలిస్తున్నారని, పూర్తిస్థాయిలో పసుపు పరిశీలించకుండానే నాణ్యత లేదని వంకతో కొనడానికి ఎవరు ముందుకు రావట్లేదని అన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట

అమరావతి,మార్చి11(ఆర్ఎన్ఎ): ఆడ బిడ్డలపై అత్యాచారం చేసిన వారు ఇకపై తప్పించుకోలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. రాష్ట్రంలో మత విద్వేషాలు లేని వాతావరణం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఠాల కుమ్ములాటలు..ఇక చెల్లవని..రాష్ట్రంలో రౌడీలు ఉండడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. రౌడీయిజం చేసి తప్పించుకుంటామంటే కుదరదన్నారు. భూ వివాదాల తోపాటు భూ కబ్జాలు భయంకరంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే భూ కబ్జాలపై ప్రత్యేక చట్టలున్నాయని.. అవి గుజరాత్ అమలు చేస్తోందన్నారు. భూ కబ్జాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా పకడ్బందీ చట్టాలు తీసుకు వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ.. తాను సైతం ఎన్నికల హడావుడిలో ఉండి వైఎస్ వివేకా హత్యపై అర్థం కానీ పరిస్థితి నెలకుందని వివరించారు. హోమ్ మంత్రి, ఉన్నతాధికారులు, డిజిపి ఇంతమంది ఉండి కూడా వైఎస్ వివేకా హత్య అర్థం కాలేదన్నారు. తామంతా తొలుత గుండెపోటు అనుకున్నామని చెప్పారు. వైఎస్ వివేకా కుమార్తె వైఎస్ సునీత పోస్ట్ మార్టం నిర్వహించాలన్నారు. కాబట్టి అసలు విషయం తెలిసిందని చెప్పారు. నా చేతిలో కత్తి ఫోటో పెట్టి.. నారా సుర రక్త చరిత్ర అని రాయించారన్నారు. తన రాజకీయ జీవితంలో హత్య రాజకీయాలు లేవని ఆయన కుండబద్దలు కొట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు జాగ్రత్త ఉండాలి.. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చెయ్యడం ఎమ్మెల్యేల బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో ఎదురు దాడి చేస్తే తప్పించు కోలేరు.. ప్రేమ పేరుతో మహిళలను ముగ్గులోకి దింపుతున్నారు.. ఇలాంటివి సహించేది లేదు.. చిన్న చిన్న అమ్మాయిలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.. ఎక్కడ గంజాయి, డ్రగ్స్ దొరికినా అయిపోతారు జాగ్రత్త అని ఆయన వార్నింగ్ ఇచ్చారు. సమస్యలు చెప్పాలనుకుంటే చెప్పండి.. కానీ, రౌడీయిజం చేస్తే ఊరుకోం.. శక్తి యాప్ అందరూ ఇన్‌స్టాల్ చేసుకోవాలి.. ఒకసారి ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే బాధ్యత తీసుకోవాలి.. పోలీసులు జాగ్రత్తగా లేకపోతే వారిపై కూడా చర్యలు ఉంటాయి.. దిశ యాప్ ఒక దిక్కుమాలిన యాప్.. శక్తి యాప్ మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రజల్లో చైతన్యం లేకపోతే చట్టాలు వృథా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. ప్రజల్లో చైతన్యం లేకుంటే చట్టాలకు విలువ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి మహిళ శక్తి యాప్ ను రక్షణగా వాడుకోవాలని సూచించారు. మహిళల్లో చైతన్యం తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. శక్తి యాప్ అత్యంత శక్తివంతంగా రూపొందించామన్నారు. పోలీసులు నిర్లక్ష్యం వహించినా వారి ఫెయిల్యూర్ సైతం రికార్డు అవుతుందని చెప్పారు. ఇలాంటి ఉదంతాలు వెలుగు చూస్తే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని రాష్ట్రంలోని ప్రతీ మహిళనూ కోరుతున్నామన్నారు. శక్తి యాప్‌కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా టీడీపీ క్యాడర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంతో కీలకమన్నారు. గత వైసీపీ ప్రభుత్వహయాంలో గంజాయి.. డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై అప్పట్లో అధికార వైసీపీని ప్రశ్నిస్తే.. పవిత్ర ఆలయాలుగా భావించే టీడీపీ కార్యాలయలపై దాడులు చేశారని వివరించారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఒక్క ఎకరాలో కూడా గంజాయి పడకుండా చూడాలని పేర్కొన్నారు. టెక్నాలజీ ద్వారా గంజాయి డ్రగ్స్ అరికడతామన్నారు. అందుకోసం ఇప్పటికే ఈగల్ టీమ్‌నూ ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని వివరించారు. అయితే గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. రాష్ట్రంలో అసాంఘిక కార్యకలాపాలతోపాటు రౌడియిజాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించని స్పష్టం చేశారు. తమ పిల్లలపై.. ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# మంగళవారం మారిషస్‌లో ప్రధాని నవీన్ రామ్‌గులాంతో మోదీ

పోర్ట్ లూయిస్: భారత్‌కు, గ్లోబల్ సౌత్‌కు మధ్య మారిషస్ ఒక వంతెన అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మారిషస్ కేవలం భాగస్వామ్య దేశం మాత్రమే కాదని, భారతదేశ కుటుంబంలో ఒక అంతర్భాగమని చెప్పారు. మారిషస్ అంటే 'మినీ ఇండియా' అని అభివర్ణించారు. ఆయన మంగళవారం మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్‌లో ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మారిషస్ ప్రధాని డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గూలమ్, వీణా దంపతులు, మంత్రివర్గ సభ్యులు సైతం పాల్గొన్నారు. భారత్, మారిషస్ మధ్య బలమైన చారిత్రక సంబంధాలు ఉన్నాయని మోదీ గుర్తుచేశారు.ఓవర్సీస్ సిటిజెన్ ఆఫ్ ఇండియా(ఓసీఐ) కార్డులను రామ్‌గూలమ్ దంపతులకు మోదీ అందజేశారు. మారిషస్‌లోని ఏడో తరం భారతీయులకు కూడా ఈ కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అంతకుముందు రెండు రోజుల పర్యటన నిమిత్తం మారిషస్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి చిరస్మరణీయమైన స్వాగతం లభించింది.రాజధాని పోర్ట్ లూయిస్‌లోని సర్ సీవూసాగర్ రామ్‌గూలమ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గూలమ్‌తోపాటు ఉప ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నేషనల్ అసెంబ్లీ స్పీకర్, ప్రతిపక్ష నేత, విదేశాంగ మంత్రి, కేబినెట్ సెక్రెటరీ తదితరులు ఘన స్వాగతం పలికారు. మోదీని స్వాగతించడానికి మొత్తం మంత్రివర్గం తరలిరావడం గమనార్హం. మంత్రులు, అధికారులు సహా 200 మందికి ఆయన కోసం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. మారిషస్‌లో నివసిస్తున్న భారతీయులు ప్రధాని మోదీకి సాదర స్వాగతం పలికారు. మోదీ బస చేసిన హోటల్ వద్ద భారతీయ మహిళలు సంప్రదాయ బిహారీ సాంస్కృతిక సంగీతభరిత నృత్యం 'గీత్ గవాయ్'తో ఆయనను స్వాగతించారు. అలాగే భోజ్‌పురి సంప్రదాయ గీతం ఆలపించారు. భారత త్రివర్ణ పతాకం చేతబూని 'భారత్ మాతాకీ జై' అని బిగ్గరగా నినదించారు. తనకు లభించిన అపూర్వమైన గౌరవ మర్యాదల పట్ల ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌కు ప్రధాని మోదీ అరుదైన కానుక అందజేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద జరిగిన మహా కుంభమేళా సమయంలో ఇత్తడి, రాగి పాత్రలో సేకరించిన పవిత్ర గంగజలాన్ని బహూకరించారు. బిహార్‌లో సాగు చేసిన సూపర్‌ఫుడ్ మఖానాతోపాటు మరికొన్ని బహుమతులు సైతం అందించారు. అలాగే ధరమ్ గోకుల్ భార్య బృందా గోకుల్‌కు బనారసీ చీరను కానుకగా ఇచ్చారు. గుజరాత్ కళాకారులు తయారు చేసిన సందేలి చెక్కపెట్టెలో ఈ చీరను అందజేశారు. అలాగే ఓవర్సీస్ సిటిజెన్ ఆఫ్ ఇండియా(ఓసీఐ) కార్డును ధరమ్ గోకుల్ దంపతులకు అందించారు. భారత్, మారిషస్ ప్రధానమంత్రులు మోదీ, నవీన్‌చంద్ర రామ్‌గూలమ్ సర్ సీవూసాగర్ రామ్‌గూలమ్ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మారిషస్ దివంగత నేత సీర్ సీవూసాగర్ రామ్‌గూలమ్ సమాధి వద్ద మోదీ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులల్పించారు. అలాగే మాజీ అధ్యక్షుడు, మాజీ ప్రధాని అనిరుధ్ జగన్నాథ్ సమాధి వద్ద నివాళులల్పించారు. వారిని స్మరించుకున్నారు.

**మోదీకి మారిషస్ అత్యున్నత పురస్కారం**

భారత ప్రధానమంత్రి మోదీని తమ దేశ అత్యున్నత పురస్కారంతో సత్కరించనున్నట్లు మారిషస్ ప్రధాని రామ్‌గూలమ్ ప్రకటించారు. మోదీకి ప్రతిష్టాత్మక 'ద గ్రాండ్ కమాండర్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ద స్టార్ అండ్ కీ ఆఫ్ ద ఇండియన్ ఓషియన్' అవార్డు అందజేస్తామని వెల్లడించారు. ఈ పురస్కారం అందుకోనున్న మొట్టమొదటి భారత ప్రధానిగా మోదీ రికార్డుకెక్కబోతున్నారు.

# రైతాంగ సమస్యలే కేంద్రంగా నిలదీయాలి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: "ముఖ్యమంత్రికి అనుభవం, జ్ఞానం లేకున్నా కనీసం కామన్ సెన్స్‌ను కూడా ఉపయోగించడం లేదు. సీఎంకు అనుభవం లేని సందర్భంలో మంత్రివర్గంలో ఒకరిద్దరు అనుభవజ్ఞులు దిశానిర్దేశం చేసి ప్రభుత్వాన్ని నడుపుతారు. కానీ రాష్ట్రంలో సీఎం, మంత్రివర్గం పనితీరు గుడ్డెద్దు చేలో పడినట్లుగా ఉంది. హామీలు, పథకాల అమలును పక్కనపెడితే ప్రజల కనీస అవసరాలైన సాగు, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటివి కూడా అందించలేకపోతున్నారు. రేవంత్ ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంది. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని వాటిని అసెంబ్లీలో ఎత్తిచూపడమే మన మీద ఉన్న అతి పెద్ద బాధ్యత" అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ అధ్యక్షుడు కె. చంద్రశేఖర్‌రావు దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న అవాస్తవాలు, వేస్తున్న నిందలను తిప్పికొట్టాలని సూచించారు. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మంగళవారం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ శాసనసభాపక్షం సమావేశమైంది. 3 గంటల పాటు జరిగిన ఈ భేటీలో బీఆర్ఎస్ తరఫున అసెంబ్లీలో లేవనెత్తాల్సిన అంశాలు, అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. "రాష్ట్ర అప్పుల లెక్కలపై రేవంత్, మంత్రులు అబద్ధాలు చెప్తున్నారు. గత ఏడాదికాలంలో రాష్ట్ర ఆర్థిక రంగం కుదేలైంది. బడ్జెట్‌తోపాటు సవరించిన అంచనాలను కూడా ప్రభుత్వం సభ ముందు పెడుతుంది. ఆదాయ లోటు కూడా భారీగా ఉండబోతోంది. అందువల్ల బడ్జెట్ ప్రతిపాదనలను లోతుగా అధ్యయనం చేయండి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో వివిధ శాఖల మంత్రులుగా పనిచేసినవారు మన పార్టీ తరఫున ఉభయ సభల్లోనూ ఉన్నారు. వారు 'షాడో కేబినెట్'లా వ్యవహరించి పద్దులపై చర్చ సందర్భంగా బడ్జెట్ ప్రతిపాదనల్లోని డొల్లతనాన్ని ఎండగట్టాలి.." అని కేసీఆర్ స్పష్టం చేశారు. తాగు, సాగునీటి కష్టాలతోపాటు రుణమాఫీ, రైతు భరోసా, విద్యుత్ కోతలు, వ్యవసాయ బోరు మోటార్లు కాలిపోతుండటం, ఎండుతున్న పంటలు వంటి రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం చేశారు.

# స్వయం ఉపాధికి రూ.6 వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులను పట్టించుకోలేదని, ఆయా వర్గాల కోసం పెట్టిన ఆర్థిక కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువత కోసం కొత్త పథకాన్ని తెస్తున్నామని చెప్పారు. ఈ పథకం కింద ఆయా వర్గాలకు చెందిన యువకులకు వ్యక్తిగతంగా రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. ఇందుకోసం ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఆ రోజు నుంచే ఆన్‌లైన్‌లో రాజీవ్ యువ వికాసం పథకం కోసం నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. వచ్చే నెల 5 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు ఈ దరఖాస్తులను పరిశీలించి, జిల్లాల కలెక్టర్లు అర్హులను ఎంపిక చేస్తారని వివరించారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని చెప్పారు. ప్రస్తుతానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల నిరుద్యోగులకు ఆయా కార్పొరేషన్ల ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తామని, ఇతర వర్గాలకు కూడా భవిష్యత్తులో అమలు చేసే ఆలోచన ఉందని భట్టి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వమే నిరుద్యోగులకు బ్యాంకు లింకేజీతో రుణం ఇప్పిస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సమానంగా ప్రయోజనం చేకూరుస్తామన్నారు. వీర వనిత చాకలి ఐలమ్మ పేరిట ఏర్పాటు చేసిన మహిళా విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం రూ.540 కోట్లు కేటాయించామని, దేశంలోనే ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి చెప్పారు. ఈ వర్సిటీ ప్రాంగణంలో ఉన్న చారిత్రక కట్టడాలను పునరుద్ధరించేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించినట్టు చెప్పారు. వర్సిటీ ప్రధాన ద్వారం మూసీ నదిని ఆనుకుని ఉందని, మూసీ పునరుజ్జీవం తర్వాత ఈ ప్రధాన గేటును తిరిగి ప్రారంభిస్తామన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

### రోబోలను రంగంలోకి దింపిన అధికారులు

**నాగర్‌కర్నూలు, (క్రైమ్ మిర్రర్):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది. శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.




## శ్రీ చైతన్య కాలేజీల్లో కొనసాగుతున్న దాడులు

### 5కోట్ల నగదును స్వాధ్వనం చేసుకున్న అధికారులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** శ్రీచైతన్య కాలేజీల్లో ఐటీ సోదాలు వరుసగా రెండోరోజూ కొనసాగాయి. మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు రూ.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఏపి, తెలంగాణతో పాటు 10 ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. అడ్మిషన్లు, ట్యూషన్ ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్టు గుర్తించారు. లావాదేవీల సాఫ్ట్‌వేర్‌ను ఐటీ అధికారులు పరిశీలించారు. శ్రీచైతన్య కాలేజీల ట్యాక్స్ చెల్లింపులపై ఐటీ ఆరా తీస్తోంది. 2020లోనూ శ్రీచైతన్య కాలేజీలపై ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతంలోనూ రూ.11 కోట్లు స్వాధీనం చేసుకున్నవిషయం విదితమే. దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రశీదులు ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్ధారించారు.

## గండిపేట వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

### ఒక విద్యార్థి మృతి...మరో నలుగురుకి తీవ్ర గాయాలు

### వీరంతా ఎంజిఐటి విద్యార్థులుగా గుర్తింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగర శివారులోని గండిపేట మూవీ టవర్స్ వద్ద మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న శ్రీకర్ అక్కడికక్కడే మృతి చెందగా, హేమసాయి, వివేక్, సుజన్, కార్తికేయ, హర్షకు తీవ్ర గాయాలయ్యాయి. ఎంజీఐటీ కాలేజీ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆరుగురు కారులో నార్సింగి నుంచి నియోపోలిస్ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. వేగంగా స్తంభాన్ని ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. క్షతగాత్రులను సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట నియో పోలీస్ సర్కిల్ ఆటోస్టాండ్ దగ్గర ఈ ప్రమాదం జరిగింది . అతివేగంగా వచ్చి ఎలక్ట్రిక్ పోల్ ను ఢీకొట్టడంతో కారు నాలుగు పల్టీలు కొట్టి తుక్కుతుక్కయింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు అక్కడిక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కారులో ప్రయాణిస్తున్న విద్యార్థులంతా ఎంజీఐటీ కాలేజీలో బీటెక్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ అని సమాచారం. గండిపేట్ లోని కాలేజీ నుంచి హైదరాబాద్ వైపు వెళుతుండగా ప్రమాదం జరిగింది. మితి మీరిన వేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో బాధితుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## పసుపు రైతుల ఆందోళన కనిపించడం లేదా

### ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ కవిత

**నిజామాబాద్,(క్రైమ్ మిర్రర్):** నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే రేవంత్ ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. మాటలు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ఎందుకు ముందుకు రావడం లేదని కవిత ప్రశ్నించారు. క్వింటా పసుపు పంటకు రూ.15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు పసుపు పంటకు కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి ఉందన్నారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ధ్వజమెత్తారు

# హైదరాబాద్‌లో రోడ్డెక్కిన ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు

## మార్కెట్ ధరలకూ భూ పరిహారం చెల్లించాలని డిమాండ్

## నేషనల్ హైవే అథారిటీ కార్యాలయం ముందు ధర్నా



హైదరాబాద్,మార్చి11(ఆర్ఎన్ఎ): ట్రిపుల్ ఆర్‌లో భూములు కల్పోతున్న బాధితులు హైదరాబాద్‌లో రోడ్డెక్కారు. తమను రోడ్డున పడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఆర్ఆర్ఆర్ బాధితులు ఆందోళనకు దిగారు. భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలంటూ బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రిజినల్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగారు. చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ విలువ రూ.5 కోట్లకు పైగా ఉంటే ప్రభుత్వం రూ.20 లక్షలు మాత్రమే చెల్లిస్తోందని...తమ భూములకు మార్కెట్ ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడేళ్ళ నుంచి న్యాయం చేయాలని అన్ని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా ఎవరు పట్టించు కోవడం లేదని ఆర్ఆర్ఆర్ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు . మున్సిపాలిటీల మధ్యలో నుంచి కాకుండా ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. వరంగల్ హైవే కోసం, కాళేశ్వరం కాలువల నిర్మాణానికి, ఎలక్ట్రిసిటీ హైటెన్షన్ టవర్స్ కోసం, యాదగిరి గుట్ట రోడ్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే తమ భూములు తీసుకుందన్నారు. అభివృద్ధి పేరుతో మళ్లీ తమ భూములను లాక్కుంటే వ్యవసాయం ఎలా చేసుకోవాలని..ఎలా బతకాలని ప్రశ్నించారు. భూముల కోల్పోతున్న బాధిత రైతులకు ప్రత్యామ్నాయం చూపి..సరైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో ట్రిపుల్ ఆర్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ముందుగా ప్రభుత్వం ట్రిపుల్ నార్త్ పూర్తి చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే దీనికి సంబంధించిన భూసేకరణ పూర్తయింది. 161.518 కిలోమీటర్ల( ట్రిపుల్ ఆర్ నార్త్) రోడ్డును రూ.7104.06 కోట్లతో నిర్మిస్తున్నారు. 1వ ప్యాకేజీ: గిర్మాపూర్ నుంచి రెడ్డిపల్లి వరకు 34.518 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ. 1529.19 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు మొయింటెనెన్స్ చేయాలి. 2వ ప్యాకేజీ: రెడ్డిపల్లి నుంచి ఇస్లాంపూర్ వరకు 26 కిలోమీటర్ల 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1114.80 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్ల మొయింటెనెన్స్ చేయాలి. 3వ ప్యాకేజీ: ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు 23 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1184.81 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు నిర్వహించాలి. 4వ ప్యాకేజీ: ప్రజ్ఞాపూర్ నుంచి రాయగిరి వరకు 43 కిలోమీటర్లు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని 1728.22 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్ల మొయింటెనెన్స్ చేయాలి. 5వ ప్యాకేజీ: రాయగిరి నుంచి తంగడ్ పల్లి వరకు 35 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1547.04 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు నిర్వహించాలి ఈ క్రమంలో ఇప్పటకిపే భూసేకరణ మొదలయ్యింది. తమకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని రైతులు హెచ్చరించారు.

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

### దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన

### గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం

### కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**ములుగు,(క్రైమ్ మిర్రర్):** తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50 లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ.. 'ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది. కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

## ఆర్థిక బాధలతో కుటుంబం ఆత్మహత్య

### పిల్లలు ఇద్దరిని చంపి దంపుతుల ఉరి

### హైదరాబాద్ హబ్సీగుడాలో ఘటన

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అప్పుల భారం తట్టుకోలేక ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. రియల్ వ్యాపారంలో వచ్చిన అప్పులు తట్టుకోలేక ఓ వ్యక్తి పిల్లలను చంపి భార్యతో సహా తానూ ఆత్మహత్య చేసుకున్నారు. కూతురు, కుమారుడిని చంపిన అనంతరం దంపతులు ఉరేసుకున్న సంఘటన హైదరాబాద్ లోని హబ్సిగూడలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. కల్వకుర్తికు చెందిన చంద్రశేఖర్ రెడ్డి(45) తన భార్య కవిత(35), కుమారుడు విశ్వాన్ రెడ్డి(14), కుమార్తె శ్రీతరెడ్డి(15)లతో కలిసి హబ్సిగూడలో ఉంటున్నారు. ఓ ప్రైవేటు కాలేజీలో టీచర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆరు నెలల నుంచి ఉద్యోగం చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి.

కుమారుడికి విషమిచ్చి అనంతరం కూతురు ఉరేసి చంపారు. అనంతరం దంపతులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకన్నారు. ఒయు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమ చావుకు ఎవరూ కారణం కాదు అని, వేరే మార్గం లేక తాము ఆత్మహత్య చేసుకున్నామని, క్షమించాలని, కెరీర్ లోనూ. శారీరకంగా, మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్నామని, మధుమెహం, నరాలు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నానని సూసైడ్ నోట్ లో చంద్రశేఖర్ పేర్కొన్నారు. కల్వకుర్తి లో విషాదచాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడంతో బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

## కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి - భువనగిరి - చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.



క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 బుధవారం 12-3-2025




## సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శంబాజీ మహారాజ్ వర్ధంతి

### సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** మంగళవారం హిందూ ధర్మం కోసం కాషా జెండా రెప రెప ల కోసం నీ మతాన్ని పుచ్చుకోను అన్న ఔరంగజేబు అనే దుర్మార్గుని కి లొంగకుండా జగదంబే అంటూ నినాదాలు ఇచ్చిన శంబాజీ మహారాజ్ వర్ధంతిని మంగళవారం నాడు శంకర్పల్లి సేవా ఫౌండేషన్ కార్యాలయంలో కొవ్వొత్తులతో నివాళి అర్పించడం ఈ సందర్భంగాశివాజీ వీరగాథలను తన కొడుకు ధరమ్ వీర్ మహారాజ్ కథలు విద్యార్థులకు చెప్పి అవగాహన కల్పించడం జరిగింది భావితరం యువత హిందూ ధర్మం కోసం చత్రపతి శివాజీ ముందుకు రాగలరని శంకర్పల్లి సేవా అధ్యక్షులు ఫౌండేషన్ ఆర్ నరేష్ కుమార్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి వేనెంద్ర చారి సభ్యులు కండక్టర్ ఇందూర్ రాజు దనసిరి వెంకట్ రెడ్డి అంతిరెడ్డి గారి సుధాకర్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకుంట చెరువు పునరుద్ధరణకు రూ.29.20లక్షల తో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:పరిగి మున్సిపల్ పరిధిలోని కొత్తకుంట చెరువు మరమ్మత్తులు పునరుద్ధరణ చేయటం కోసం రూ. 29. 20 లక్షల వ్యయంతో స్థానిక నాయకులు అధికారులతో కలిసి మంగళవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ధ్వంసమైన చెరువు పునర్నిర్మాణం కోసం రూ. 29. 20లక్షలతో అభివృద్ధి చేయడంజరుగుతుందన్నారు.మున్సిపాలిటీలో ఉన్న ఏకైక చెరువు అని దానిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు న్యాయవాది కడుమూర్ ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, చౌడపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీ సభ్యులే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు

### ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ఇందిరమ్మ కమిటీల ప్రధాన లక్ష్యం

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను గ్రామాలలో ఉండే ఇందిరమ్మ కమిటీ సభ్యులే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు అని గ్రామాలలో ఉండే ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కమిటీల ప్రధాన లక్ష్యం అని పరిగి నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారంపరిగి పట్టణంలోని మినీస్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన పరిగి నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ గ్రామ కమిటీల సమీక్ష సమావేశంలో అన్ని విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ గ్రామాలలో పూర్తిగా ఇండ్లు లేని వారికిని గుర్తించి ముందుగా వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులకు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాకంచెర్ల పెంటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్ పరిగి నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి: జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**త్రాగునీటి సమస్య, ఎల్ఆర్ఎస్ పై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష**

**తమ విధులను అశ్రద్ధచేస్తే చర్యలు తప్పవు**



**చౌటుప్పల్, మార్చి 11, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** వేసవికాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన నివారణ చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు తెలిపారు. చౌటుప్పల్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో మంచినీటి సరఫరా, ఎల్ఆర్ఎస్ పై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ నెల 31 లోపు ఎల్ఆర్ఎస్ రుసుముతో పాటు ప్రో-రాటా బహిరంగ స్థలం ఛార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% బోర్ వెల్స్, హ్యాండ్ పంప్‌లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. మంచినీటి ట్యాంకుల పరిస్థితి, లీకేజీల పై పరిశీలన చేసి ట్యాంకుల మరమ్మతులు, క్లీనింగ్ పనులు చేయించాలని, విధులను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. మండలంలోని గ్రామాల వారీగా మంచినీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులను అరా తీశారు. మంచినీటి పథకాలకు విద్యుత్ సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని, పరీక్షల సీజన్ అయినందున హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ళకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నివాస ప్రాంతాలతో పాటు అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సమృద్ధిగా శుద్ధి జలాలు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ప్రతి ఆవాసంలో ఒక్కో నివాస గృహం వారీగా శుద్ధి జలాలు అందేలా నీటి సరఫరా వ్యవస్థను చక్కదిద్దాలని, కుళాయిల బిగింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయించాలన్నారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే వెంటనే వాటిని సరిచేయాలన్నారు. రానున్న వేసవి కాలంలో మంచి నీటి సమస్య తలెత్తకుండా ఇప్పటినుండి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ నీరు, బోర్ లలో ఉన్న నీరు సరిపోకపోతే స్థానికంగా ఉన్న బోర్ లను కూడా తీసుకొని మంచినీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మంచినీటి సమస్య ఉన్న దగ్గర అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. వర్షాకాలంలో వర్షం నీరు వృధా పోకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ను అందరూ ఉపయోగించుకునేలా గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు ప్రోత్సహించాలన్నారు. గ్రామాలలో కార్యదర్శులే ప్రధానమని, గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కార్యదర్శులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో మంచినీటి సమస్య, చెత్త, డ్రైనేజీలు, నర్సరీలు, విద్యుత్తు తదితర అన్ని సమస్యలను కార్యదర్శులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సమస్యపై జిల్లా కేంద్రంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది ఇప్పటివరకు ఏ విధంగా పనిచేసినప్పటికీ ఇప్పటినుండి కచ్చితంగా పనిచేయాలని, గ్రామాలలో అన్ని వార్డులలో తిరిగి సమస్యలను తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచిగా పని చేసినవారికి ప్రజలలో గుర్తింపు ఉంటుందన్నారు. తన బాధ్యతలను ఎవరు విస్మరించిన చూస్తూ ఊరుకోమని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో తహసిల్దార్ లు తరచుగా రివ్యూలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శేఖర్ రెడ్డి, డీఈ దీన్ దయాల్, తహసీల్దార్ హరికృష్ణ, ఎంపిడిఓ సందీప్ కుమార్, ఏఈవో ముత్యాల నాగరాజు, ఎంపీవో అంజిరెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పరిగి నియోజకవర్గంలో ప్రధాన రహదారుల అభివృద్ధికి కృషి

### పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచించారు. 315 కోట్ల వ్యయంతో పరిగి నియోజకవర్గంలో మంగళవారం రహదారులకు శంకుస్థాపనలు చేశారు. 120 కోట్లతో పరిగి-వికారాబాద్ నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి 120 కోట్లతో పరిగి-షాద్నగర్ 4లేన్ల రోడ్డు నిర్మాణానికి 75 కోట్లతో గడిసింగాపూర్-రంగారెడ్డి పల్లి డబుల్ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులు,అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేపాల్ రెడ్డి, ఈ మున్సిపల్ కౌన్సిలర్ వెంకటేష్, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, కుల్కచర్ల మాజీ ఎంపీపీ సత్యమ్మహరిచందర్,నవాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అదనపుకలెక్టర్అరుణ శ్రీ



పెద్ద పెల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరోపెద్దపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి ప్రభుత్వ గురుకులాల్లో చదివే బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని రంగంపల్లిలో ఉన్న మహాత్మజ్యోతిభా పూలే బీసి బాలికల గురుకులాన్ని తనిఖీ చేశారు. బాలికల గురుకులంలో అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, విద్య బోధన వివరాలను ఆరా తీశారు. బీసీ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ మణిదీప్తి ఉన్నారు.

## సిపిఐ దశాబ్ది ఉత్సవాలకు కదిలిన ఎర్రదండు

**తుక్కుగూడలో సిపిఐ జిల్లా స్థాయి సెమినార్ సమావేశాలు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కునంనేని సాంబశివ రావు, ప్రముఖులు**

**కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్లకు దోచిపెట్టె బడ్జెట్ం కొనం నేని సాంబశివరావు**

**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిరర్):** దేశ సంపద ద్యూటీ చేస్తున్న కార్పొరేట్లు మోడీ వారికి భజన చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణం నేని సాంబశివరావు ఆరోపించారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్న నరేంద్ర మోడీ పేదవారిని మరింత దిగదార్చి కార్పొరేట్లకు భజన చేస్తున్న మోడీ బండారాన్ని ప్రజలు గుర్తించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం తుక్కుగూడ లక్ష్మీ గార్డెన్ లో జరిగిన సిపిఐ జిల్లా స్థాయి సెమినార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పేద వాళ్ళ ఆర్థిక పరిస్థితి దిగజారిందని కానీ కార్పొరేట్ల సంపద 100 రెట్లు పెరిగిందని ఇది ఏమి మాయ నరేంద్ర మోడీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు పన్నుల విధానాన్ని మార్చి జిఎస్టి పేరుతోటి పేదల మీద 97% పన్నులు వసూలు చేస్తూ వసూలు చేసిన డబ్బులను కార్పొరేట్లకు మేపుతున్నాడని ఆయన విమర్శించారు దేశంలో ఖనిజ సంపద ప్రకృతి సంపదలను కార్పొరేట్లు యవేచ్ఛగా దోచుకుపోతున్న నరేంద్ర మోడీ వారికి మరింత దోచుకునే అవకాశాలు కల్పించడం బాధాకరమని ఆయన మండిపడ్డారు ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామిక వాదుల మీద కవులు కళాకారుల మీద దాడులు హత్యలు జరుగుతున్నాయని ఇది ముమ్మాటికీ కార్పొరేట్ల ప్రభుత్వమని ఆయన అన్నారు ప్రజలు తిరుగుబాటు చేస్తేనే ప్రభుత్వాలు రాజ్యాలు మారతాయని శ్రామిక రాజ్యాన్ని నిర్మాణం చేయడానికి ప్రతి కమ్యూనిస్టు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మణ్ మాట్లాడుతూ మానసిక దృఢత్వంతో మంచి ఆలోచనలు మంచి వ్యక్తిత్వం కలిగిన వారు దేనినైనా విజయం సాధిస్తారని ఆయన తెలిపారుకమ్యూనిస్టుల త్యాగాలు చాలా గొప్పవి వాటిని ప్రజలకు అందే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు

ఈ సెమినార్ కార్యక్రమానికి అధ్యక్షునిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి రాష్ట్ర సమితి సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు పానుగంటి పర్వతాలు ముత్యాల యాదిరెడ్డి కే రామస్వామి, మహేశ్వరం నియోజకవర్గం బి దత్తు నాయక్, కావలి నరసింహ ఓరుగంటి యాదయ్య పై మీద జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి టి రామకృష్ణ ఎం ప్రబలింగం బీ జంగయ్య బాతరాజు నరసింహ పబ్బతి లక్ష్మణ్ ఎం శ్రీను ఆర్ యాదగిరి నీలమ్మ బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పల్నాటి యాదయ్య కె.రాజు,దేవేంద్ర గౌడ్ బ్రహ్మాచారి, ఎన్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.




## అర్ధరాత్రి రామగుండం పోలీస్ కమీషనర్ ఆకస్మిక తనిఖీ లు



పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోరామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., అర్ధరాత్రి సమయంలో రామగుండం రైల్వే స్టేషన్, గోదావరి ఖని బస్ స్టాండ్, రామగుండం పోలీస్ స్టేషన్, పలుప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. రామగుండం పోలీస్ కమీషనర్ గా బాధ్యత లు స్వీకరించిన శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డిఐజి ఆకస్మికంగా అర్ధరాత్రి వేళగోదావరిఖని, రామగుండం ప్రాంతంలో పరిస్థితి ఎలా ఉంటుంది, పోలీసుల పెట్రోలింగ్, గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రత్యక్షంగా పరిశీలించారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లలో ప్రయాణికులతో మాట్లాడడం జరిగింది. అనంతరం రామగుండం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీడీ బుక్‌ను పరిశీలించారు. ఆ సమయంలో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలు, విధులను అడిగి తెలుసుకున్నారు. రాత్రి డ్యూటీ వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .

# త్వరిత గతిన పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం

జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్

ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి.

నేరనియంత్రణలో బాగంగా అన్నీ ప్రాంతాలలో సిసిటివి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి.

ప్రజలకుమెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయాలి.







**క్రైమ్ మిర్రర్, నల్గొండ జిల్లా:** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో మంగళవారం నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్మునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ఏర్పాటుకు కృషి చేయాలని,నేర నియంత్రణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛంధంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. హైవేలు, ప్రధాన కూడళ్లలో, పార్కింగ్ ప్రాంతాలలో, పెట్రోల్ పంపులు, ధాబాల ఎంట్రీ, ఎగ్జిట్ లలో హై రెజల్యూషన్ గల సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకునేల సంభందిత యజమానులకు తెలియజేయాలని ఎస్.హెచ్.ఒ. లకు సూచనలు చేశారు. వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని వివరించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి మౌనిక ఐపీఎస్, యస్.బి డియస్పి రమేష్, డిటిసి డీఎస్పీ విఠల్ రెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, డిసిఆర్బి డీఎస్పీ సైధా, సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

## నార్సింగి జిల్లా పరిషత్ పాఠశాలలో నూతన తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్





**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ ఆదర్శవంతంగా అభివృద్ధి చేపట్టేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. నార్సింగి మున్సిపల్ పరిధిలోని నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 81 లక్షల పీఎం శ్రీ నిధుల ద్వారా నిర్మించిన 6 తరగతి గదులు, 1.43 లక్షల ఏడబ్ల్యుపి నిధుల ద్వారా నిర్మించిన 11 తరగతి గదులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా అభివృద్ధి పరుస్తున్నామన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు నూతనంగా తరగతి గదులను నిర్మించడం జరిగిందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకోని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తేస్తే వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్, మాజీ సర్పంచు లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి





గండిపేట్(క్రైం మిర్రర్): రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గండిపేట్‌లోని ఎంజీఐటీ కళాశాలలో సీఎస్ఈ 1వ సంవత్సరం చదువుతున్న ఆరు గురు విద్యార్థులు టిఎస్08ఈజీ4929 నెంబర్ గల స్విఫ్ట్ కారులో ప్రయాణిస్తున్నారు. రాజపుష్ప కన్‌స్ట్రక్షన్స్‌లోని ప్లాట్ 01 సమీపంలోని నియోపోలీస్ రోడ్డు వద్ద వారి కారు బలంగా వచ్చి ఢీకోట్టింది. ఈ ప్రమాదంలో కారు నడిపిస్తున్న శ్రీకార్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న మరో ఐదు మంది హేమసాయి, వివేక్, సృజన్, కార్తికేయ, హర్షలకు తీవ్ర గాయాలు కావడంతో వారిని చికత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శ్రీకర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చరీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

చౌటుప్పల్, మార్చి 11, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): బడ్జెట్ సమావేశాలలో విద్య, యువజన రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ... బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి, యువజన రంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించాలని అన్నారు. మౌలిక సదుపాయాలు లేక రోజురోజుకు ప్రభుత్వ విద్యారంగం బలహీన పడుతుందని అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. యువత సరైన నైపుణ్యం లేక ఉపాధి అవకాశాలు అందుకోలేకపోతున్నారని,నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉద్యోగాలకు అర్హత గల నైపుణ్యాన్ని అందించాలని అన్నారు. యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రోత్సాహకాలు, విద్యారంగానికి, యువజన రంగానికి నిధులు కేటాయించి భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు దోనూరి శ్రావణ్, పోలేపల్లి మల్లేష్, బాలెం సాయి చరణ్, కక్కిరేణి సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## కారు బీభత్సం... ఇంజనీరింగ్ విద్యార్థి మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు

హైదరాబాద్, క్రైమ్ మిర్రర్ : నగర శివారులోని గండిపేట మూవీ టవర్ వద్ద మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న శ్రీకర్ అక్కడికక్కడే , హేమ సాయి, వివేక్, సుజన్, కార్తికేయ, హర్షకు తీవ్ర గాయాలయ్యాయి. ఎం జి ఐ టి కాలేజీ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆరుగురు కార్లు నార్సింగ్ నుంచి నియో పోలీస్ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. వేగంగా స్తంభాన్ని కొట్టడంతో కారు నుజ్జునుజ్జయింది. క్షతగాత్రులను సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న నార్సింగ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## డ్రైవర్ను తొలగించారని కక్షతో పాఠశాల పై బాంబు దాడి.!




పాట్నా, క్రైమ్ మిర్రర్ : బస్సు డ్రైవర్ ను తొలగించారనే కక్షతో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై రాళ్ళు బాంబులతో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ లోని హాజీపూర్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్ల బాంబులతో దాడి చేశారు. దీనిపై పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్కూల్ వెలుపల ఉన్న సీసీ కెమెరాలు రికార్డ్ అయిన దృశ్యాల ఆధారంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎవరు గాయపడలేదని పోలీసులు తెలిపారు. ఇటీవల ఓ డ్రైవర్ను విధుల నుంచి తొలగించడంతో అతడే ఈ దాడికి పాల్పడి ఉంటాడని పాఠశాల యాజమాన్యం అనుమానం వ్యక్తం చేయడంతో ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అవి వైరల్ గా మారాయి.

## నకిలీ డిఎస్పీ అరెస్ట్..

ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసగిస్తున్న నిందితుడు.





క్రైమ్ మిర్రర్, సూర్యాపేట : ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ యువత నుంచి డబ్బులు వసూలు చేసి మోసగిస్తున్న నకిలీ డిఎస్పిని సూర్యాపేటలో సోమవారం అరెస్టు చేస్తున్నట్లు డిఎస్పి నరసింహ తెలిపారు. సూర్యాపేటలో ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. సూర్యాపేట పట్టణంలోని శ్రీ గ్రాండ్ హోటల్లో ఓ అనుమానాస్పద వ్యక్తి ఉన్నట్లు యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. వారు అతడిని అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితుడిని సూర్యాపేట జిల్లా మఠం పెల్లికి చెందిన బత్తుల శ్రీనివాస్ గా గుర్తించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో డిఎస్పీగా పరిచయం చేసుకొని పోలీస్ పౌరసరఫరాల శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఏపీలో పలుచోట్ల నమోదైన కేసుల్లో జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చాడు. 2024 సెప్టెంబర్ నుంచి తిరిగి డిఎస్పీగా పరిచయం చేసుకుంటూ మోసాలు ప్రారంభించాడు. కోదాడకు చెందిన యువతికి ఎస్సై ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ. 36 లక్షలు తీసుకున్నాడు. కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తానని ఆంధ్ర ప్రదేశ్ లోని మార్టూరుకు చెందిన యువకుడి నుంచి, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ గురజాలకు చెందిన మరో వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేశాడు. తాజా నిందితుడిని పట్టుకొని రూ. 18 లక్షలు, కారు, పోలీస్ యూనిఫాం తదితరులను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్టు ఎస్పీ తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# మార్కెట్ యార్డ్ లో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి

## రాచకొండ కమిషనర్ జి సుధీర్ బాబు ఐపీఎస్ కు వినతి... గడ్డిన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్

**క్రైమ్ మిర్రర్, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** మామిడి సీజన్ దృష్ట్యా బాటసింగారం పండ్ల మార్కెట్ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని, మార్కెట్ అనుమతి లేకుండ ఇతర ప్రాంతాల్లో అమ్ముతున్న వారిపై నిఘా వేసి చర్యలు చెప్పట్టాలని కోరుతూ మంగళవారం సాయంత్రం రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు (ఐపీఎస్) గారిని కోరిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంగడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ లో ఈ సంవత్సరం మామిడి పండ్ల విక్రయాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున మార్కెట్ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ లోని రాచకొండ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపీ జి సుధీర్ బాబు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా మామిడి క్రయ విక్రయాలు, నగదు లావాదేవీలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున తాత్కాలిక మార్కెట్ లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందుకు ఔట్ పోస్ట్ కావాలని సీపీ ని కోరగా వెంటనే ఏర్పాట్లు పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. అదేవిధంగా పండ్ల మార్కెట్ కి వచ్చే దిగుమతులను తగ్గించే విధంగా కొంతమంది బ్రోకర్లతో కుమ్మక్కై బయట ప్రాంతాలలో వ్యాపారం చేస్తూ అమ్ముతున్నారని దీనివలన మార్కెట్ ఆదాయంకి గండి పడుతున్నట్లు తెలిపారు.



ఇలాంటి వారిపై నిఘా ఉంచి ఎస్ఓటీ మరియు విజిలెన్స్ వారితో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ బాస్కర చారి, సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, చెన్ రెడ్డి, రఘుపతిరెడ్డి, దోమలపల్లి అంజయ్య, జిన్నం వెంకటేశ్వర్లు గుప్తా తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ముష్కే నరసయ్య

**మందమర్రి టౌన్ మార్చ్ 11 క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్ 58. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముస్కే నరసయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల కార్మికులహక్కుల కొరకు ముందుండి పోరాడుతామని తాను ఎప్పుడు ముందుంటానని ఏలాంటిసమస్య ఉన్న కార్మికుల పక్షాన స్పందించి వారి వెంటే ఉంటామని అన్నారు. నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను యూనియన్ అభివృద్ధి కొరకు నా వంతుగా పాటుపడతానని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి డివిజన్ నాయకులు రీజనల్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాలలోని స్నేహ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్నికైన నరసయ్య ను యూనియన్ నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్ 58. రాష్ట్ర డివిజన్ రీజనల్ నాయకులు పాల్గొన్నారు.

# భారత నూనె గింజల పరిశోధన సంస్థలో ఈ నెల 13న నూనె గింజల కిసాన్ మేళా

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్‌లోని భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ(ఐసీఏఆర్%-%ఐఐవోఆర్)లో మార్చి 13న నూనె గింజల కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్దేశకులు డాక్టర్ రవికుమార్ మాథూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసుమ, ప్రొద్దు తిరుగుడు, ఆయుదం, నువ్వులు, అవిసెలు, వలిసెలు వంటి పలు ముఖ్యమైన నూనె గింజల పంటల్లో ఈ సంస్థ ద్వారా అభివృద్ధి చేయబడిన అధిక దిగుబడి నిచ్చే మేలు రకం వంగడాలు, సంకర రకాలు, అంతర పంటలు, ఇతర యాజమాన్య పద్దతులను రైతులకు ప్రతేక్షంగా చూపటానికి క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఇతర సంస్థల సాంకేతికతను కూడా ఎక్జిబిషన్‌లో ప్రదర్శిస్తాయన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన నిపుణులు తమ విలువైన సూచనలు ఇవ్వడానికి రైతులకు అందుబాటులో ఉంటారన్నారు. రైతులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవటానికి, నూనె గింజల పంటల దిగుబడి పెంచుకోవడంలో వారికున్న సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఇది ఒక మంచి వేధిక అన్నారు. రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వహకులు కోరారు.

# బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక అధికారి సమీక్షా సమావేశం




**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ కార్యాలయంలలో ప్రత్యేక అధికారి పి.శ్రీధర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. త్రాగునీటి వనరులు, వార్డు వారీగా కార్యాచరణ ప్రణాళిక, వివిధ వార్డులలో పారిశుధ్య పనుల నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే, అడ్వర్‌టైస్మెంట్ పన్నుల వసూలు, ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్స్, ఆన్%-%అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజనీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివద్ధి పనుల పురోగతి, నూతన అభివద్ధి పనులు, వన మహోత్సవంలో మొక్కల పెంపకం, నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వహణ, రాబోవు సంవత్సరంలో టార్గెటగ్స్ ప్రకారం నర్సరీల పెంపు, వివిధ వార్డులలో వీధి దీపాల నిర్వహణ, నూతన లైట్లు ఏర్పాటు, రిపైర్స్, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణాలపై చర్యలు, కోర్టు కేసులు, నూతన బడ్జెట్ ప్రతిపాదనలు, బ్యాలెన్స్, చెల్లింపులు ఆ%వి% ట్ అభ్యంతరాలు, బ్యాంకు లింకేజీ, ఇందిరా మహిళా శక్తి స్కీమ్, వివిధ టార్గెట్స్, నూతన సంఘాల ఏర్పాటు, స్వచ్ఛ సర్వేక్షన్%-%2025, సిటిజన్ ఫీడ్ బ్యాక్‌పై సమీక్షించారు. ఈ సమావేశంలో కమీషనర్ శరత్‌చంద్ర, హెచ్ఎండబ్ల్యుఎస్అండ్ఎస్‌బి డీజీఎం మహేశ్వరి, మున్సిపల్ మేనేజర్ మంజులత, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, జలమండలి మేనేజర్ టి.శ్రీనివాస్, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ల అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డిఈవోలు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.



# తాగడానికి నీళ్లు ఇవ్వలేదని మహిళపై గొడ్డలితో దాడి

**మందమర్రి టౌన్ మార్చి 11 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణం అంగడి బజార్ ఏరియాలోని పాత సిపిస్సిలో మద్యం మత్తులో తాగునీరు ఇవ్వలేదనే సాకుతో కందుల కుమార్ అనే వ్యక్తి పొగిడి రాంబాయి అనే మహిళపై గొడ్డలితో దాడి చేశాడని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పాత సీపీస్సీ రోడ్డులో నివాసమున్న కుమార్ కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యం బారిన పడ్డాడని అప్పటి నుండి ఆర్కే- 5 ఏరియా నస్పూర్ కాలనీకి కుటుంబంతో సహా వెళ్లి అక్కడే ఉంటున్నాడు తెలిపారు. నాలుగు రోజుల క్రితం పాత సీపీస్సీ రోడ్డులోని తన తల్లి ఇంటికి వచ్చాడు. వచ్చి ఇక్కడే మద్యం సేవిస్తూ ఉంటున్నాడని అన్నారు. సోమవారం రాత్రి సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో అతిగా మద్యం సేవించి సమీపంలోని రాంబాయి ఇంటికి వెళ్లి త్రాగేందుకు నీరు కావాలని అడిగాడు. రాంబాయి కుమారుడు రవికుమార్ తాగేందుకు నీరివ్వగా వాటిని తాగి వెళ్లిపోయాడు. మళ్లీ కొంచెం సేపటికి వచ్చి నీరు కావాలని అడిగగా రాంబాయి నీళ్లు లేవని సమాదానం చెబుతూ ఖాళీ బిందెను చూపించింది. మీరు కావాలనే తాగేందుకు నీరు ఇవ్వడం లేదని బయటకు వెళ్లి గొడ్డలి తీసుకుని వచ్చి దాడి దాడి చేశాడు. ఇంట్లో ఉన్న రవికుమార్ బయటకు వచ్చే లోపల కుమార్ ఫరారయ్యాడు. సమాచారం పోలీసులకు అందించగా వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి రాంబాయిని మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ తలించారు. రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలిస్తుండగా మంగళవారం జాతీయ రహదారి టోల్ గేట్ వద్ద




పారిపోవడానికి సిద్ధంగా ఉన్న కుమార్ ని అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



# పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు పెండింగ్ వేతనాలను వెంటనే అందించాలని మండల వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నకెరకంటి శంభయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత ఎంపీవో శశికళకు పెండింగ్ వేతనాలు అందించేలా చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు శంభయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన విధంగా ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందించాలని, గత ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడమే కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వేతనాలు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈనాటి కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ గడ్డం వెంకన్న, లింగయ్య,రవి, కృపాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. 18వ డివిజన్‌లోని ఓంనగర్ కాలనీ, రాక్‌చర్చ్ ముందల పద్మారావుగౌడ్ హోటల్ ముందర నుంచి ఎస్ఎం ఎంక్లేవ్ గేటు వరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ పనులను కాంట్రాక్టర్‌తో కలిసి పర్యావేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




# అధికారంలో ఉన్నా లేకున్నా బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

గండిపేట్(క్రైం మిర్రర్): అధికారంలో ఉన్నా లేకున్నా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గట్టు రామచందర్‌రావును మంగళవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. మణికొండలోని ఆయన నివాసానికి చేరుకోని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ఏకీకృతమైన ల్యాంకో హిల్స్ విద్యుత్ శక్తి ఆఫీసు వద్ద కల్వకుంట్ల కవితకు సాధరంగా సగౌరవంగా స్వాగతం పలుకుతూ గజమాలతో సత్కరించారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపధ్యంలో ఎమ్మెల్సీ కవిత మణికొండలోని అల్కాపూరి కాలనీలోని ఆయన నివాసానికి చేరుకోని పరామర్శించారు. ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా బీఆర్ఎస్ పార్టీ ప్రతి నాయకుడు ప్రజా సంక్షేమం గురించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. మణికొండలో మరీ ప్రత్యేకించి గుడ్ మార్నింగ్ నినాదంతో ప్రతి రోజూ ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల బాగోగులను తెలుసుకుంటూ ప్రజాభిప్రాయ సేకరణ గావిస్తున్నారని తెలుసుకోని అది తనకు సంతోషదాయకమని మునుముందు కూడా ఇదే మాదిరిగా ప్రజలతో మమేకమై ఏ ఎన్నికలు జరిగినా గులాబీ జెండా రెపరెపలాడే విధంగా కష్టపడి పని చేయాలని సూచించారు. అంతా సర్దుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత గట్టు రామచందర్‌రావుకు భరోసా ఇచ్చారు. ఈ





కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపరెడ్డి, డాక్టర్ కీర్తి లతా గౌడ్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, విజయలక్ష్మి, రాజేంద్రప్రసాద్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, కృష్ణ రాజీ, సుమనళిని, భానుచందర్, కందాడ ప్రవీణ్, బుద్దోల్ బాబు, మహేందర్, కృపాకర్, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్‌చారి, శేఖర్, శివ, యుసేన్, తిరుపతి, మోనిష్, ప్రశాంత్, రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, మధుచందన, బిందు, అనూష, అన్ను, సంధ్య, అన్నపూర్ణ, సాగర్, హరి, ప్రసాద్, రాధిక, ప్రియా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 12-3-2025


# పోలీస్ అకాడామీలో ప్రారంభమైన ఏఎంవీఐ శిక్షణ తరగతులు

## హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్








గండిపేట్(క్రైం మిర్రర్): రాజా బహాదర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడామీలో కొత్తగా ఎంపికై నియమకపత్రాలు పొందిన అసిసెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్(ఏఎంవీఐ) శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరైయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జూలై 9వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో శిక్షణ పొందుతున్న ఇన్‌స్పెక్టర్లు సమర్థవంతంగా పేరు తేవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. గతంలో నెల రోజుల పాటు శిక్షణ ఉండేది ఇప్పుడు నాలుగు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఫీల్డ్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా పని చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. రవాణా శాఖ గౌరవాన్ని కాపాడుతుందన్నారు. ఉద్యోగం పొందినప్పుడు ఎలా ఉంటారో దానిని ఎప్పటికీ కంటిన్యూ చేయాలన్నారు. మీరు చేసే పని రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తగ్గించేలా పని చేయాలన్నారు. ఫిట్‌నెస్ ఉందా లేదా డ్రై వింగ్ లైసెన్స్ ఇస్తున్నామా లేదా అనే విధంగా పని చేయవద్దు అన్నారు. ఈ శిక్షణ ద్వారా ప్రేమ ఆప్యాయత, కటిన్యత ఉండాలన్నారు. ఇది కంటిన్యూ చేస్తే మీకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రావు అన్నారు. రవాణా శాఖ మంచి పేరు తీసుకురావాలన్నారు. రవాణా శాఖ డిపార్ట్‌మెంట్‌కి మొదటిసారి లోగో తయారు చేశామన్నారు. రవాణా శాఖ రూల్స్ పాటించని వారు మన వాహనాలు చూసిన మన లోగో ను చూసిన భయపడాలన్నారు. నియమనిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. వారికి సాంస్కతిక కార్యక్రమాలు పాటలు తదితర కంపిటిషన్ పెట్టాలన్నారు. ఈ ట్రై నింగ్ అయిపోయిన తరువాత ఇప్పటికే ఉద్యోగాలు పొందిన పాత వారికి 50 మంది చోప్పున ఒక బ్యాచ్‌గా రెండు నెలల శిక్షణ ఉండాలన్నారు. సమాజంలో మంచి ఆఫీసర్‌గా ఉండాలన్నారు. గతంలో 46 జీవో, 317 జీవో కోసం పిలిస్తే డైరెక్టర్ శ్రీనివాస్‌రావు స్పష్టంగా చెప్పాల్సింది చెప్పేవారు అన్నారు. మీ టాలెంట్ ప్రూవ్ చేసుకోవడానికి మంచి ప్లాట్‌ఫామ్ దోరికిందన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్‌ను, వాహన సారధి ఆటోమేటిక్ టెస్టింగ్ డ్రైవింగ్ సెంటర్లను ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని డిపార్ట్‌మెంట్ గౌరవం పెరగడం అవసరమన్నారు. మరో సారి కాలేజీలో జాయిన్ అయ్యామనుకోని నేర్చుకోని చదువుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో మనస్సు పెట్టి శిక్షణ తీసుకోవాలన్నారు. ఈ శిక్షణ మీ జీవితంలో మార్పు తెచ్చి భవిష్యత్తుకి మర్గాదర్శకత్వం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కమీషనర్ సురేంద్రమోహన్, తెలంగాణ పోలీస్ అకాడామీ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, డిప్యూటీ డైరెక్టర్ నర్మదా తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలని ధర్నా

### ఎల్ఆర్ఎస్ ఫీజు లేకుండా రిజిస్ట్రేషన్ లు చేయాలి

### చౌటుప్పల్ రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షులు పేరపల్లి స్వామి





**చౌటుప్పల్, మార్చి 11, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం మండల కమిటీ అధ్యక్షులు పేరపల్లి స్వామి ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. అనంతరం వారు మాట్లాడుతూ... 2022 సంవత్సరం కంటే ముందు జరిగిన డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ లను యధావిధిగా ఎల్ఆర్ఎస్ ఫీజు లేకుండా రిజిస్ట్రేషన్ చేయాలని చౌటుప్పల్ రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షులు పేరపల్లి స్వామి గౌడ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రిజిస్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సబ్ రిజిస్టర్ ఆఫీసర్ కు పేరపల్లి స్వామి గౌడ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెరెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ.. ప్రస్తుతము 2022 తర్వాత జరిగిన లే అవుట్ లలోని ప్లాట్ లకు మార్చి 31వ తేదీ కాకుండా డిసెంబర్ 31 వరకు పొడిగించాలన్నారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ కూడా చేయాలని రియలటర్స్ సంఘం తరపున వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా కొనుగోలుదారులకు, అమ్మకం దారులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేతరాజు శేఖర్, సోమయ్య, ఎండి చాంద్ పాషా, రషీద్, కొయ్యడ బాలయ్య, అంజయ్య యాదయ్య, నల్ల అంజయ్య, అనంతుల నరసింహా, బొమ్మకంటి గోపాల్, జెట్టి కృష్ణయ్య, జయ రామకృష్ణ, ఆవుల గణేష్, బద్దుల సుధాకర్, ఐతగోని వెంకటేష్, నూకల శ్రీను, సారయ్య, నోముల రాజు, సుక్క శ్రీశైలం, కానుగు శేఖర్, శ్రవణ్, ఏం లింగస్వామి, దొండి నరసింహ, శ్రీను, కొండూరు శ్రీను, కటికం అంజయ్య, ఎర్రబోతు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ, కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి..!

### బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



**పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరోకమాన్ పూర్, మార్చి 11:** ఇసుక లారీలు డీకొని మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాతో పాటు వారి కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగం కేటాయించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. విచల విడిగా నడుస్తున్న ఇసుక లారీలతో రహదారులు రక్తసిక్తంగా మారుతూ ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇసుక రావాణాను అరికాడుతామని నాడు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఎందుకు నియంత్రించ లేకపోతున్నారని మంత్రి శ్రీధర్ బాబును ప్రశ్నించారు. ఏరు దాటేదాకా ఓడ మల్లన్న ఏరు దాటకా బోడ మల్లన్న అనే సామెత చందంగా అధికారంలోకి రావడం కోసం అప్పుడు ఎక్కడ ప్రమాదం జరిగితే అక్కడికి వెళ్లి రాజకీయ రాద్దాంతం చేసినారు. మరి ఇప్పుడు అధికారంలో ఉన్న మీరు ఈ ఇసుక లారీల ప్రమాధాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మంథని నియోజకవర్గంలో ఇసుక రీచ్ ల నుండి పగలు రాత్రి అనే తేడా లేకుండా ప్రతి నిత్యం వేలాది ఇసుక లారీలు నడుస్తున్నాయన్నారు. ఈ ఇసుక లారీల వల్ల రహదారి పై ప్రయాణం ప్రమాధకరంగా మారిందన్నారు. నీటితో నిండు కుండల కళకళలాడే గోదావరి నదిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎడారిగా మార్చిందన్నారు. ఎడారిగా మారిన గోదావరి నుండి 24 గంటలు ఇసుకను తోడేస్తూ.. ఇసుక బకాసూరులకు రాష్ట్ర ప్రభుత్వం కొమ్ముకాస్తుందన్నారు. ప్రక్కన ఉన్న పెద్దపల్లి నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్యే ఇసుక రీచ్ లు లేకుండా చేశారని, స్థానిక అవసరాలకు ఉపయోగ పడేలా చర్యలు చేపట్టారాన్నారు. అలాగే మంథని నియోజకవర్గంలో ఇసుక రీచ్ లను రద్దు చేసి స్థానిక నియోజకవర్గం ప్రజల అవసరాలకు మాత్రమే ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా మంత్రి శ్రీధర్ బాబు ఎందుకు చోరువ తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అప్పుడు ఇసుకను బీఆర్ఎస్ నాయకులు దోపిడీ చేస్తూ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించినవారు.. ఇప్పుడు ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో చెప్పగలరా.. అని ప్రశ్నించారు. ఇప్పటికైనా విచ్చల విడిగా కొనసాగుతున్న ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తేనే.. రోడ్డు పై జరిగే ప్రమాధాలాకు ఆగుతాయని లేదంటే.. నిత్యం ప్రజలు అరిచేతిలో ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణం చేయాల్సిన దుస్థితే నెలకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక బకాసూరులకు అండగా నిలుస్తోందా .. లేదా ప్రజల ప్రాణాలకు రక్షణగా చర్యలు తీసుకుంటుందా.. జవాబు చెప్పాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, జూలపల్లి, సిద్దిపల్లె మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు కొయ్యడ కుమార్ యాదవ్, నాయకులు నీలం శ్రీనివాస్, సుధాకర్, తోట రాజ్ కుమార్, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వర్రీ లలిత్‌తులసీరామ్

గండిపేట్(క్రైం మిర్రర్): మహనీయుల జయంతోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వర్రీ లలిత్‌తులసీరామ్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ 2025 నూతన కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో ఆయనను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్‌దాస్, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్, పంబాల రాజు, గోడుగు సంజీవ, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతులు జీవితంలోని ప్రతి అవకాశాన్ని స్వీకరించి అన్ని రంగాల్లో విజయం సాధించాలి.......

### ఐ సి ఎఫ్ ఏ ఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ గ్రూప్ అధ్యక్షురాలు ఎన్. శోభారాణి ఎస్‌ఎస్వి.




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** యువతులు జీవితంలోని ప్రతి అవకాశాన్ని స్వీకరించి అన్ని రంగాల్లో విజయం సాధించాలని ఐ సి ఎఫ్ ఏ ఐ గ్రూప్ అధ్యక్షురాలు ఎన్. శోభారాణి యశస్వి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, దొంతంపల్లి లో గల ఐబీఎస్ లో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐఎఫ్ఎస్ఈ ప్రపంచవ్యాప్తంగా స్త్రీలకు సమాన హక్కులతో కూడిన వాతావరణాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. విజయలక్ష్మి( రిజిస్టార్), ఐ ఎఫ్ హెచ్ ఈ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎల్. ఎస్ గణేష్, ప్రముఖ వక్తలు ఉమా చిగురుపాటి, ప్రముఖ విద్యావేత్త ఎం. బాల లత లు పాల్గొని మాట్లాడుతూ మహిళల కోసం విద్య ఎంతో ముఖ్యమైనదని వివరించారు. తమ అనుభవాలను విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులకు సమయ నిర్వహణ పట్ల అవగాహన కల్పించారు. ఏవైనా కష్ట నష్టాలు ఎదురైతే వాటిని ధైర్యంగా ఎదుర్కొని, భవిష్యత్తును స్వయంగా సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడానికి ప్రొఫెసర్ కళా చేంజి, డాక్టర్. వి. పద్మావతి. డాక్టర్. జయంతి రెడ్డి, డాక్టర్. మధుపమ, డాక్టర్ ఆశ, డాక్టర్ జి కే శ్రీకాంత్, వి. మధుసూదన రావు( జాయింట్ రిజిస్టార్), పి. మురళి సహకరించారు. కార్యక్రమానికి సుమారు 500 మంది మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్స్ ఫలితాలను నిలిపివేయాలి: కట్టెల లింగస్వామి



**చౌటుప్పల్, మార్చి 11, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** ఎస్ సి లల్లో ఏబిసిడి వర్గీకరణ పూర్తయిన తర్వాతనే గ్రూప్స్ ఫలితాలు వెల్లడించాలని, అప్పటివరకు గ్రూప్స్ ఫలితాలు నిలిపివేయాలని మాదిగ విద్యావంతుల వేదిక నాయకులు కట్టెల లింగస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన రోజే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ప్రసంగిస్తూ, ఏబిసిడి వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అప్పటివరకు అన్ని పోటీ పరీక్షల ఫలితాలు నిలుపుదల చేస్తామని ప్రకటించారని అన్నారు. ఇప్పుడు ఆ హామీని కాదని గ్రూప్-1 ఫలితాలను విడుదల చేసి, మళ్ళీ మిగతా పోటీ పరీక్షల ఫలితాలను కూడా విడుదల చేయబోతున్నట్లు ప్రభుత్వం తేదీలను కూడా ప్రకటించడం అన్యాయమని అన్నారు. దీని ద్వారా మాదిగ అభ్యర్థులు పదుల సంఖ్యలో ఉద్యోగాలను నష్టపోతున్నారని అన్నారు. జనాభా దమాషా ప్రకారం వర్గీకరణ న్యాయంగా జరపి, ఏ ఒక్క ఉపకులానికి అన్యాయం జరగకుండా లోపాలను సరిచేసి వర్గీకరణ చట్టాన్ని తీసుకురావాలని ఆయన అన్నారు. అప్పటివరకు అన్ని పోటీ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని కోరారు.

# ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలి

## రీజనల్ ఆఫీసర్ ను కలిసిన భూ నిర్వాసితులు

## అలైన్‌మెంట్ ను ఓ ఆర్ ఆర్ నుండి 40 కిలోమీటర్ల వద్దకు మార్చాలి

## ట్రిబుల్ ఆర్ భూనిర్వాసిత ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి





**చౌటుప్పల్, మార్చి 11, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత బాధితులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేసి ఆదుకోవాలని చింతల దామోదర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల, వలిగొండ , భువనగిరి-రాయగిరి, గజ్వేల్, సంగారెడ్డి మునిసిపాలిటీ ,రూరల్ ఏరియాల ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత రైతులు, హెచ్ఎండిఏ ప్లాట్ల యజమానులు ట్రిబుల్ ఆర్ భూనిర్వాసిత ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్.హెచ్.ఎ.ఐ రీజనల్ ఆఫీసర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... భూములు కోల్పోయిన రైతులు సచ్చి బతుకుతున్న శవాలతో సమానమని అన్నారు. నార్త్ సైడ్ ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ డిపిఆర్లో తప్పులు ఉన్నాయని రీ సర్వే చేయాలని కేంద్ర ప్రభుత్వం ఎన్.హెచ్.ఎ.ఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించినదని గుర్తు చేశారు. ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ ని 40 కిలోమీటర్లకు తీసుకుపోవడం వలన గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు ప్రభుత్వానికి నష్టపరిహారం, బాధితుల సంఖ్య కూడా తగ్గుతుందనీ తెలిపారు. ఈ ప్రాంత రైతులు గతంలో వివిధ రకాల ప్రభుత్వ ప్రాజెక్టులు నేషనల్ హైవే లకు, విద్యుత్తు లైనులకు, నీటి కాలువల కోసం రెండు మూడు సార్ల తమ భూములను కోల్పోయారనీ, మళ్లీ ఇప్పుడు ఉన్న భూములని ట్రిబుల్ ఆర్ లో కోల్పోతున్నారన్నారు. చౌటుప్పల్, చిట్యాల, వలిగొండ, భువనగిరి, గజ్వేల్ నుండీ సంగారెడ్డి వరకు ఇప్పటికే ఉన్న 100 ఫీట్ల రోడ్డు వలన, టోల్ గేట్లు కట్టి కొత్తగా వేస్తున్న ట్రిబుల్ ఆర్ రోడ్డుని వాడాల్సిన అవసరం ఉండకపోవచ్చునీ అన్నారు. చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్, తూప్రాన్, సంగారెడ్డి మున్సిపాలిటీలను 2-3 భాగాలుగా విడదీస్తూ ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వెళ్తుందనీ, భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూ సేకరణలో కోల్పోతున్న భూనిర్వాసితులలో 80% రైతులు నుండి అంగీకార పత్రం తీసుకోవాలన్నారు. భూ నిర్వాసిత రైతులతో కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో లు మాట్లాడి వాళ్ళకేం కావాలో అడిగి తెలుసుకుని 80 శాతం మంది రైతులను ఒప్పించి భూమి తీసుకోవాలన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వము కనీసం 20% రైతుల అంగీకారంతో భూ సేకరణ చేయకుండానే టెండర్లకు నోటీసులు ఇచ్చి 2013 భూ సేకరణ చట్టాన్నికి తూట్లు పొడుస్తూ రైతులనుండి అన్యాయంగా భూములను గుంజుకోవాలని చూస్తున్నారన్నారు. చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ రేట్ కి రెండింతలు మున్సిపాలిటీలలో, గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రెట్ల పరిహారం ఇచ్చి తీసుకుపోవాలన్నారు. చౌటుప్పల, బోనగిరి-రాయగిరి, గజ్వేల్, సంగారెడ్డి మున్సిపాలిటీ ప్రాంతాలను, హెచ్ఎండిఏ ప్రాంతాలను విడదీస్తున్న తప్పులతో కూడిన నార్త్ సైడ్ ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ ని ఓ ఆర్ ఆర్ నుండి 28 కిలోమీటర్లకు బదులుగా 40 కిలోమీటర్లకు మారుస్తూ శాస్త్రీయంగా కొత్త డి పి ఆర్ ని తయారు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి పంపించాలని రీజనల్ ఆఫీసర్ కి ఇచ్చిన వినతిపత్రం ద్వారా తెలిపామన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దూడల బిక్షం గౌడ్, బిజెపి జిల్లా నాయకులు, భూ నిర్వాసితుడు గుజ్జుల సురేందర్ రెడ్డి, భూ నిర్వాసిత రైతులు మరుపాక లింగం గౌడ్, జాల వెంకటేష్ యాదవ్, జంగయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, అంజయ్య యాదవ్, మైసయ్య యాదవ్, గుండెబోయిన గాలయ్య, యాదవ్, పంకర్ల యాదయ్య యాదవ్, గంగనబోయిన వెంకటేష్ యాదవ్, బల్కే మధు, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నాగవెల్లి దశరథ గౌడ్, జనార్దన్ రెడ్డి, మెట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, మాదుగుల యాదగిరి, వల్లూరి భోగయ్య, మంద శేఖర్ రెడ్డి, గంగదేవి నరసింహ, సాధనబోయిన స్వామి యాదవ్, గజ్వేల్ రైతులు జోసెఫ్, తొర్రి మల్లేష్, గౌరారం రాజు, ఉప్పు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల నిధుల దుర్వినియోగం పై తనిఖీ చేసిన అధికారులు

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** నాంపల్లి మండలంలోని చిట్టెం పహాడ్ ప్రాథమిక పాఠశాలకు మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు దుర్వినియోగం విషయంలో అందిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాంపల్లి ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మంగళవారం చిట్టెం పహాడ్ పాఠశాలలో విచారణ చేపట్టారు. పాఠశాలకు మైనర్ మరమ్మతులు, మూత్ర శాలల నిర్మాణం, మంచినీటి సదుపాయం కోసం, ఎలక్ట్రిసిటీ పనుల కోసం ఆరు లక్షల 50 వేల రూపాయలు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు మంజూరు కావడం జరిగింది. పాఠశాలకు చేయవలసిన ఎలక్ట్రిసిటీ పనులు చేయలేదని, మంచినీటి వసతి కల్పించ వలసి ఉండగా పాత ట్యాంకు కు నల్ల కనెక్షన్లు ఇచ్చినట్లు, మోటర్ బిగించ కుండా ఇటీవలనే ఎలాంటి కరెంట్ కనెక్షన్, పైప్ లైన్ కనెక్షన్ లేకుండా వాటర్ ట్యాంకు లో ఒక పాత మోటర్ వేసి ఉంచినట్లు ప్రత్యేక అధికారి గుర్తించారు. పాఠశాల ఆవరణలో మూత్రశాలలు నిర్మించాల్సి ఉండగా పూర్తిస్థాయిలో నిర్మించకుండానే సగం పనులు చేసి పనులు పూర్తయినట్లు గా రిపోర్టు ఇవ్వటం ఏమిటని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అంటే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉంటారని, కేవలం చైర్మన్, హెచ్ ఎం తీర్మానం మేరకే నిధులు ఎలా డ్రా చేస్తారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఎంబి నమోదు చేసిన పనులపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నిజనిర్ధారణ చేయాలని, పాఠశాలకు ప్రహరీ నిర్మాణం, మూత్ర శాలల నిర్మాణం చేపట్టాలని ప్రజలు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరి స్వర్ణకుమారి, మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్, మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, బుషి పాక ఏడుకొండలు, గిరి స్వామి, బచ్చన బోయిన శ్రీశైలం, పందుల బిక్షం, అబ్బన బోయిన సైదులు, బుషిపాక నరేష్, కృష్ణ ఉగ్గపల్లి శ్రీను, వజ్జ వెంకట్ రెడ్డి, నరసింహ, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ త్వరలో ఏర్పాటు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## మహిళలకు వ్యాపార అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలు

## స్వశక్తి మహిళ సంఘాలకు నిర్వహించిన వ్యాపార అభివృద్ధి శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, క్రైమ్ మిర్రర్ బ్యూరోమార్చి -11: మహిళలకు వ్యాపార అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ అందించేందుకు జిల్లాలో మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను వీ-హబ్ సహకారంతో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళ సంఘాలకు నిర్వహించిన వ్యాపార అభివృద్ధి శిబిరం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో మహిళల వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీ-హబ్ సహకారంతో త్వరలో మహిళ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభిస్తామని తెలిపారు. స్వశక్తి మహిళ సంఘాలకు వ్యాపారాల అభివృద్ధి, ఎంఎస్ఎంఈ పై అవగాహన పెంచుకోవాలని, నైపుణ్య అభివృద్ధి అవకాశాలు, వీటి ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాన్ని తెలియజేశారు. వ్యాపార అభివృద్ధి శిక్షణలు భాగంగా ఉత్పత్తి తయారీ మార్కెటింగ్ బ్రాండింగ్ వ్యాపార నిర్వహణ అంశాల లో మహిళలకు శిక్షణకు ఇచ్చి వ్యాపారాన్ని పెంచుకునే మార్గాన్ని అందించనున్నట్లు తెలిపారు. నైపుణ అభివృద్ధిలో భాగంగా ఆహార ఉత్పత్తి కలలు హస్తకళలు టెక్స్టైల్స్ వంటి రంగాల్లో సేమ్ ఉపాధి సాధనకు కావాల్సిన శిక్షణ అందిస్తామని అన్నారు.మహిళలు తాము అనుకున్న రంగంలో ఓపికతో ఉంటే విజయాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఒక వ్యాపారం ప్రారంభించిన వెంటనే అధిక లాభాలు రావడం సాధ్యం కాదని, ఒక 6 నెలలు, సంవత్సరం పాటు కష్టతరంగా ఉన్న తట్టుకునే నిలబడినప్పుడే మన వ్యాపారం అభివృద్ధి పొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీ-హబ్ సంచాలకులు జహీద్ అక్తర్ షేక్, వీ- హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, స్టూడెంట్ ప్రోగ్రామ్ లీడ్ జై, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయిరాం, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మురళి, గోదావరిఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉష, విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆలోచనలు కార్య రూపం దాల్చేందుకు వీ హబ్ సహకారం: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## యువత జాబ్ సీకర్ గా కాకుండా జాబ్ ప్రొవైడర్ గా మారాలి

విద్యార్థులకు నిర్వహించిన ఐడియేషన్ బూట్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పెద్దపల్లి, క్రైమ్ మిర్రర్ బ్యూరోమార్చి -11: యువత ఆలోచనలు కార్య రూపం దాల్చేందుకు వీ హబ్ సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యార్థులకు నిర్వహించిన ఐడియేషన్ బూట్ క్యాంపు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యార్థులు జాబ్ చేసే ధోరణి నుంచి జాబ్ లు సృష్టించాలనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచి మనం పెరిగిన వాతావరణం ఒక మంచి జాబ్ దొరికితే లైఫ్ సెటిల్ అవుతుంది అని ఆలోచన మనకు ప్రేరేపిస్తుందని, వీ హబ్ ద్వారా యువతకు మరో వైపు గల అవకాశాలు, యువత ఆశయాలకు తోడ్పాటు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.చుట్టూ ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో వినూత్న ఆలోచనలు చేసి యువత పెద్ద పెద్ద కంపెనీలను స్థాపించిందని తెలిపారు. స్విగ్గి, ఓయో, రాపిడో, ఓలా వంటి వివిధ కంపెనీలు చిన్న చిన్న ఆలోచనలతో ప్రారంభమయ్యాయని అన్నారు. యువత తనకు పరిమితులు విధించుకోవద్దని, మనం ఆలోచిస్తే సమాజంలో అనేక అవకాశాలు వస్తాయని అన్నారు. చిన్న చిన్న ఆలోచనలతో వచ్చే యువతకు వీ హబ్ ద్వారా వివిధ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.మన చుట్టూ ఉన్న ఏదైనా సమస్య పరిష్కారానికి యువత ఐడియా తో వస్తే దాన్ని కాదే రూపం దాల్చేందుకు అవసరమైన ఫైనాన్స్ సపోర్ట్, మార్కెటింగ్, ప్రోడక్ట్ తయారీ వంటి వివిధ దశల్లో తోడ్పాటు అందించేందుకు వీ హబ్ పని చేస్తుందని అన్నారు. యువత ఆలోచనకు సపోర్ట్ చేసేలా వీ హబ్ లో ఎకో సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ, 2018 లో వీ హబ్ ను గ్లోబల్ ఎకనామిక్ సమ్మెలో భాగంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సోషల్ ఇంపాక్ట్ లో భాగంగా మహిళలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ



అందిస్తామని తెలిపారు. 17 నుంచి 23 వయసు మధ్యలో గల మహిళ విద్యార్థులకు శిక్షణ అందిస్తామని అన్నారు.వీ హబ్ ద్వారా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. సోంత ఐడియా ఉన్న మహిళలకు సోంత వ్యాపార ఏర్పాటుకు అవసరమైన సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీ-హబ్ సంచాలకులు జహీద్ అక్తర్ షేక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, స్టూడెంట్ ప్రోగ్రామ్ లీడ్ జై, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయిరాం, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మురళి, గోదావరిఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉష, విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను రాజగోపాల్ రెడ్డి ని కలిసిన బొబ్బిళ్ళ మురళి

**చౌటుప్పల్, మార్చి 11, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చౌటుప్పల దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిటీ సభ్యులు మంగళవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. త్వరలోనే దేవాలయాన్ని సందర్శించి దేవాలయ అభివృద్ధి కోసం సమీక్షిస్తానని రాబోయే శ్రీరామనవమి సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని తెలియజేశారని దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నూతన చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, గుఱ్ఱం వెంకటేశం, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, తూర్పాటి నరసింహ, వర్కాల వెన్నెల, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీలను మోసం చేసిన ప్రభుత్వం

## సమస్యలపై నిలదీస్తే అణచివేస్తారా?

## మీడియా సమావేశంలో మండిపడ్డ షర్మిల



విజయవాడ,మార్చి11(ఆర్ఎన్ఎ): అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదేనని.. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. వారి గొంతు నొక్కి, ఆందోళలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్ట అని అన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని.. వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని షర్మిల డిమాండ్ చేశారు. ఒగన్‌వాడీలకు నెలకు గౌరవ వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తక్షణం గ్రాట్యూటీ చెల్లింపు హామీని అమలు చేయాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలని, హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. విధి నిర్వహణలో అంగన్‌వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ. 20 వేలు ఇవ్వాలన్నారు. వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల అన్నారు.

# మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి

## రాజధాని నిర్మాణం కోసం వివిధ మార్గాల ద్వారా నిధులు

## గతంలో 30వేల ఎకరాలు కావాలన్న జగన్ అమరవాతిని నిర్లక్ష్యం చేశారు

## అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి నారాయణ వెల్లడి



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై పురపాలకశాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 64,721 కోట్లు ఖర్చవుతుందని.. వచ్చే మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాజీ సీఎం జగన్.. ఆ తర్వాత ప్లేట్ ఫిరాయించారని ఎద్దేవా చేశారు. రాజధాని నిర్మాణం కోసం బహుళ పక్ష ఏజెన్సీలు, భూములు అమ్మడం, లీజుల ద్వారా నిధులు సేకరిస్తామని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్ ఫ్రాస్టక్చర్,ఎల్పీఎస్ మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం 64,721.48 కోట్లు ఖర్చవుతుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ నిధులను వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నామని.. బహుళ పక్ష ఏజెన్సీలు, బ్యాంకుల నుండి లోన్?లు, కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంటులను పొందడం ద్వారా నిధుల సేకరిస్తున్నామని తెలిపారు. రైతులకు అభివృద్ధి చేసిన ఎ÷-లాట్లను దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.2019-24 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ పక్రియలో జాప్యం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు భూమిని రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని.. ప్రపంచంలోనే టాప్ 5 రాజధానిగా అమరావతి ఉండాలని సీఎం ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేశారని పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ కలిసి 13,400 కోట్లు రుణం ఇస్తున్నాయని వివరణ ఇచ్చారు.కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు 5 వేల కోట్లు లోన్ ఇస్తుంది. హడ్కో నుంచి రూ.11000 కోట్లు రుణం రెండు మూడు రోజుల్లో వస్తుంది. కేంద్రం గ్రాంట్ కింద మరో రూ.1560 కోట్లు ఇస్తుంది. అమరావతి లోపల భూములు అమ్మడం, లీజు ద్వారా అలాగే జాతీయ, అంతర్జాతీయ మార్కెట్?లో తక్కువ వడ్డీకి లోన్ తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామని మంత్రి నారాయణ అసెంబ్లీలో వెల్లడించారు. అమరావతిలో 106 ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్దంగా ఉన్నాయని చెప్పారు. టెండర్ల పక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్లు ఇచ్చేందుకు అథారిటీ అనుమతి తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు(మెయిన్ రోడ్లు) 165 అడుగులు,185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తాం.. ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో.. మిగతావి రెండేళ్లు, అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. కానీ ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడి ఎక్కడా రాజధాని ఏర్పాటు చేయలేదు మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాజధానికి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారు. శాడిజంతో కక్ష సాధింపుతో ఆర్ -5 జోన్ చేసి 50 వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారని మండిపడ్డారు. వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నాం.. వేరొక చోట స్థలం కేటాయించి అమరావతి భూములను రాజధాని కోసం తీసుకుంటామని స్పష్టం చేశారు. గత అయిదేళ్ల పరిణామాల వల్ల కొందరు వెనెక్కి వెళ్లారని తెలిపారు. 31 ఆర్గనైజేషన్‌లకు 629.3 ఎకరాలకు అంగీకారం తెలిపామన్నారు. 13 సంస్థలకు ఇచ్చిన భూములు రద్దు చేశామన్నారు. 1280 ఎల్‌పీఎస్ రోడ్లకు టెండర్లు పిలిచామన్నారు. కొండవీటి వాగు, వాగు గ్రావీటీ కెనాల్‌లకు టెండర్లు పిలిచామన్నారు. మొత్తం 73 వర్కులకు రూ.64,721 కోట్లు ఎస్టిమేషన్ వేశామని... వీటిలో 62 పనులను టెండర్లు అయిపోయాయని చెప్పారు. గత ముఖ్యమంత్రి 50 వేల మందికి సెంటు లెక్కన ఇచ్చారన్నారు. వారికి ప్రత్యామ్నాయ స్థలం ఇచ్చి ఆ భూమిని కూడా తీసుకుంటామని మంత్రి నారాయణ సభలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం అరాచక పాలనలో అమరావతి నిర్వీర్యం ఒక భాగమని సుజనాచౌదరి అన్నారు. భారత రాజ్యాంగాన్ని గత ప్రభుత్వం తుంగలోతొక్కిందని ఫైర్ అయ్యారు. ఇదే అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాపిటల్‌ను సెలెక్ట్ చేశారని.. రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో తెలంగాణకు హైదరాబాద్‌ను.. ఏపీకి ఎలె÷-టకెడ్ గవర్నమెంట్ క్యాపిటల్‌ను నిర్ణయించుకోవచ్చని చెప్పారన్నారు. క్యాపిటల్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశామన్నారు. ఈ క్యాపిటల్ విషయంలో జగన్ చేసిన అరాచకానికి ఎవరు బాధ్యులో కూడా తేల్చాలన్నారు. అసలు క్యాపిటల్ విషయంలో చట్టాన్ని మార్చాలంటే లీగల్, ÷నాన్స్ క్లియరెన్స్ ఎవరు ఇచ్చారని... క్యాబినెట్‌కు ఎవరు పెట్టారని అడిగారు. కోట్లాది రూపాయలు లాయర్లకు ఈ విషయంలో ఎవరు ఖర్చుపెట్టారని ప్రశ్నించారు. అమరావతి విషయంలో కాస్తా ఎమోషన్ అయ్యి న్యాయవాదులతో ఇక్కడ అన్యాయం జరుగుతోంది అని చెప్పానని.. మూడు పంటలు వచ్చే భూమిని సీఎం చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో రైతులు ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా అమరావతి రైతులు పోరాడేటప్పుడు ఒక అంగుళం కూడా కదిలించలేరని చెప్పానని తెలిపారు. నాకు 600 ఎకరాలు ఉన్నాయని నోటీసు ఇచ్చారు. అయితే నాకు, నా కుటుంబానికి ఇక్కడ అంగుళం కూడా లేదు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయానికి కారణం ఎవ్వరో తెల్చాలి' అని కోరారు. సీఆర్డీఏ చట్టంలో చేయాల్సిన పనులు చేశారా లేదా ... రాజ్యాంగాన్ని వయలేట్ చేశారన్నారు. రైతులను పెయిడ్ ఆర్టిస్టులు అని హింసించారని.. అలాంటి వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. 2013 రివైజ్డ్ ల్యాండ్ అక్విజేషన్ కోసం కొన్ని వేల కోట్లు ఇవ్వాల్సి వచ్చేదన్నారు. అందుకే రైతులకు న్యాయం చేయాలంటే సీఆర్డీఏ చట్టాన్ని, రేరా చట్టం పరిధిలోకి తేవాలన్నారు. నాన్ రివెన్యూ ఇన్కం వస్తే తప్ప రాష్ట్రం ముందుకు వెళ్లలేదని...హ్యాబిటేషన్‌ను పెంచి యుటిలైజేషన్ పెంచకపోతే ఎలా అని ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రశ్నించారు.

# పత్రికలకు ప్రకటనల్లో నిధుల దుర్వినియోగం

## అక్రమ చెల్లింపులపై విచారణకు మంత్రి పార్ధసారధి హామీ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** గత ఐదేళ్లలో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఆరోపించారు. సాక్షి పత్రికకు రూ.400 కోట్లు ప్రకటనల రూపంలో అప్పనంగా చెల్లించారని చెప్పారు. వార్తా పత్రికల్లో ప్రభుత్వ ప్రకటనలపై ఏపీ శాసన మండలిలో ఛైర్మన్ మోషేనురాజు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ దీనిపై విచారణకు సభాసంఘం వేయాలని మండలి ఛైర్మన్‌ను ఆయన కోరారు. అనంతరం మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ ఆ పత్రిక కొనుగోలు కోసం గత ప్రభుత్వం వాలంటీర్లకు రూ.200 చొప్పున చెల్లించిందని చెప్పారు. అక్రమంగా జరిగిన ఈ చెల్లింపులపై విచారణ చేపడతామని.. సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. మరోవైపు వరద బాధితులకు ఆర్థిక సాయంపై మండలిలో చర్చ జరిగింది. ప్రభుత్వానికి వైకాపా అధ్యక్షుడు జగన్ రూ.కోటి విరాళం ఇచ్చారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొనగా.. మంత్రి పార్ధసారథి స్పందించారు. జగన్ ప్రభుత్వానికి విరాళం ఇవ్వలేదని తెలిపారు. దీనిపై విచారణకు కమిటీ వేసేందుకు సిద్ధమని హోంమంత్రి అనిత ప్రకటించారు.

# డంకీ మార్గంలో వెళుతూ మృత్యువాత

## గుజరాత్‌కు చెందిన వ్యక్తి మృతి

**అహ్మదాబాద్,(క్రైమ్ మిర్రర్):** అక్రమంగా అమెరికాకు దొడ్డిమార్గంలో వెళ్తున్న భారతీయులను ఆ దేశం వెనక్కి పంపిస్తున్నప్పటికీ కొందరు దీనినే ఎంచుకుని ప్రమాదాల బారిన పడుతున్నారు. భారతీయులు అక్రమంగా ఇతర దేశాలకు వెళ్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ కొందరు ప్రమాదకరమైన డంకీ మార్గాల్లో అగ్రదేశానికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. ఈనేపథ్యంలోనే తాజాగా గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి కుటుంబంతో సహా డంకీ రూట్ లో అమెరికాకు వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసింది. మృతుడిని గుజరాత్‌లోని సబర్‌కాంతా జిల్లాలోని మోయద్ గ్రామానికి చెందిన దిలీప్ పటేల్‌గా గుర్తించారు. దిలీప్ పటేల్ అమెరికాలో స్థిరపడాలనే ఆలోచనతో ఇటీవల ఓ ఏజెంట్‌ను సంప్రదించారు. తన భార్య, చిన్నారితో సహా ముగ్గురిని అమెరికా పంపడానికి రూ.కోటి చెల్లించాలని వారు కోరడంతో తమ భూమిని విక్రయించి.. వచ్చిన రూ.కోటి చెల్లించినట్లు స్థానికులు పేర్కొన్నారు. రెండు నెలల క్రితం అతడు కుటుంబంతో సహా టూరిస్ట్ వీసాపై దుబాయ్ వెళ్లి, అక్కడి నుంచి నికరాగ్వాకు వెళ్లాడు. అక్కడినుంచి డంకీ మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో మధుమేహ వ్యాధిగ్రస్తుడైన దిలీప్ అనారోగ్యానికి గురయ్యారు. ఆ సమయంలో అతడికి మందులు లభించకపోవడంతో అనారోగ్యం తీవ్రమై కోమాలోకి జారుకొని మృతి చెందాడని అధికారులు పేర్కొన్నారు. కాగా మృతుడి భార్యాబిడ్డలు అక్కడే చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని స్థానిక పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి విదేశాంగ శాఖ సహాయం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటినుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి (ఫ్గ÷్గ÷ణజీ ఓతిణసజీనిబిబ) గుర్తింపు, తరలింపు పక్రియను వేగవంతం చేశారు. ఈక్రమంలోనే ఇటీవల 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే.

# వైసిపి హయాంలో భారీగా భూ కుంభకోణాలు

## భూహక్కుల పునరుద్ధరణకు కేంద్రం చొరవ తీసుకోవాలి

## లోక్‌సభలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా భూ కుంభకోణం చోటు చేసుకుందని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు విమర్శించారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని నిజమైన యజమానులకు భూ హక్కులు పునరుద్ధరించేందుకు సహకరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం లోక్‌సభలో జీరో అవర్‌లో గత జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన భూ కుంభకోణాలపై ఆయన గళం విప్పి.. వాటిని ఎండగట్టారు. 40 వేల ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా ఫ్రీహోల్డ్‌గా మార్చారని ఆరోపించారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.14,831 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. అలాగే గత వైసీపీ పాలనలో.. కేంద్ర నిధుల దుర్వినియోగం పై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. ఏపీ ప్రభుత్వం సవరించిన కొత్త ల్యాండ్ రీ సర్వే, టైట్లింగ్ యాక్ట్‌కు అనుమతి తెలపాలని కేంద్రానికి ఆయన కీలక సూచిన చేశారు. ఇక సరిహద్దు రాళ్లకు వైఎస్ జగన్ బొమ్మ వేయడం ద్వారా రూ.700 కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. అలాగే అక్రమంగా కేటాయించిన నిషేధిత భూములతో ఇళ్ల స్థలాల పట్టాల పథకం కింద రూ.3 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సోదాహరణగా వివరించారు. మరోవైపు నకిలీ పత్రాలతో విశాఖ,తిరుపతి,చిత్తూరులో రూ.4,939కోట్ల విలువైన పట్టణ భూములను కబ్జా చేశారని విమర్శించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022లో మార్పులు చేయడం ద్వారా తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన విధేయులకు వైసీపీ భూములు కట్టబెట్టిందని టిడిపి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో చోటు చేసుకున్న పలు అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణ జరుపుతోంది. అందులోభాగంగా ఇప్పటికే పలు అవినీతి, అక్రమాలపై బహిర్గతం చేసింది. ఇక గత ప్రభుత్వ పాలనలో భూ కుంభకోణాలు మాత్రం లెక్కకు మిక్కిలిగా జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. అందులో పార్టీకి చెందిన పలువురు కీలక నేతల పేర్లు సైతం వెలుగులోకి వచ్చాయి.

# ఆడుదాం ఆంధ్రాపై ఎసిబి విచారణ

## నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైసీపీ హయాంలో నిర్వహించినటువంటి ఆడుదాం ఆంధ్రాపై విచారణకు ఏపీ ప్రభుత్వం ఎసిబి విచారణకు ఏపీ సర్కార్ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో జరిగిన అవకతవకలు, ఆరోపణలన్నింటిపై కూడా సమగ్ర విచారణ జరుగబోతోంది. ఏపీలో ఎన్నికలకు ముందు యువ ఓటర్లను టార్గెట్ చేస్తూ ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమం కింద దాదాపు రూ.119 కోట్లలో 45 రోజుల్లోనే ఖర్చు చేశారు. దీనికి సంబంధించి సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ప్రశ్నించగా.. దానికి క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇచ్చారు. కేవలం 45 రోజుల్లో రూ.119 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. కేవలం రూ.119 కోట్లే కాదు అంతకుమించి దీంతో కుంభకోణం జరిగిందిని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దాదాపు రూ.400 కోట్లకు పైగా కుంభకోణం జరిగిందని, కేవలం రూ.119 కోట్లకు సంబంధించి ఆడుదాం ఆంధ్ర ఖర్చు మాత్రమే కాదు జిల్లా ఫండ్స్ కూడా దీనికి పూర్తి స్థాయిలో ఖర్చు చేశారనే అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ స్కామ్‌పై సమగ్రమైన విచారణ జరపించాలని ఎమ్మెల్యేలు గౌతు శిరీష, భూమా అఖిలప్రియ కోరారు. ÷ఖనిపై వెంటనే స్పందించిన సర్కార్ ఆడుదాం ఆంధ్రాలో అవకతవకలపై విచారణకు ఆదేశిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏసీబీ విచారణ చేసి ఆడుదాం ఆంధ్రాలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకునేలా సిఫారసు చేస్తారని సమాచారం. ఆడుదాం ఆంధ్రాలో అనే కార్యక్రమం పెట్టి భారీ ఎత్తు ఖర్చుల చేశారని, అంతే కాకుండా క్రీడాకారులను అపహాస్యం చేశారని, ఎన్నికలకు ముందు యువతను ప్రలోభపెట్టే విధంగా ఈ క్రీడా సంబరం నిర్వహించారని ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా ముగింపు కార్యక్రమానికి రెండు కోట్లు కేటాయించి.. తర్వాత ఆఖరి నిమిషానికి మరో మూడు కోట్లు పెంచినప్పటికీ కూడా ముఖ్యమంత్రి ఆ కార్యక్రమానికి హాజరుకాలేదని తెలుస్తోంది. వ్యవహారంలో కేవలం 45 రోజుల్లో విలువైన ప్రజాధనాన్ని పూర్తి స్థాయిలో దుర్వినియోగం చేశారని అనే అనుమానాలను శాసనసభలో సభ్యులు వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి స్థాయి విచారణకు మంత్రి కూడా సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. ఆడుదాం ఆంధ్రాలో భారీ ఎత్తున ఖర్చు చేశారని, కిట్ల రూపంలో నాశిరకమైన సరుకులను కొనుగోలు చేసి కమిషన్లు కొల్లగొట్టారనే అనుమానాలు ఉన్నాయి. అప్పట్లో మంత్రిగా పనిచేసిన రోజాపై కూడా అనేక అభియోగాలు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయిలో ఏసీబీ విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలు

## అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలను ప్రతిపాదించామని శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ వెల్లడించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారని.. వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. అంశాన్ని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రస్తావించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలని.. అప్పుడే వారి కాళ్లపై వాళ్లను నిలబట్టడానికి అవకాశమేర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.దీనిపై మంత్రి లోకేష్ సమాధానమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి, 21 రకాల దివ్యాంగుల్లో 9 రకాల వారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. వీరి కోసం రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఐఈఆర్ పిల్లలు చొప్పున 1358 మంది టీచర్లు ఉన్నారని తెలిపారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల మేరకు 2025-26కు గాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్లను ప్రతిపాదించామని చెప్పారు. నూరుశాతం మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నామన్నారు. టీచర్- స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10, సెకండరీలో 1: 15 ఉండాలన్నారు. సెకండరీలో రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపారు. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 బుధవారం 12-3-2025

# త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## గడువులోగా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి 25% రీబేట్ పొందాలి

## 1919 ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్, జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి

### త్రాగు నీటి సరఫరా, ఎల్.ఆర్.ఎస్, ఇందిరమ్మ ఇండ్లు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, క్రైమ్ మిర్రర్ బ్యూరోమార్చి 11:** జిల్లాలో ఎక్కడా త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలను కట్టుదిట్టంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష త్రాగు నీటి సరఫరా, ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ ఇండ్ల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.మన జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలో అప్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నివేదిక ముందుగానే తయారు చేసుకుని సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇంట్రాలో లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఏదైనా ఆవాసాలకు గ్రిడ్ వాటర్ అందడం లేదా వంటి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నీటి వనరుల ప్రాజెక్టు లలో త్రాగు నీరు సరఫరాకు వీలుగా వాటర్ లెవల్స్ మెయింటైన్ చేయాలని, దీనికి సంబంధించి సమాచారం ఎప్పటికప్పుడు తనకు అప్డేట్ చేస్తూ ఉండాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సంబంధించి లీకేజిలు, పంప్ మరమ్మత్తు ఏవైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ చేపట్టాల్సిన చర్యల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని అన్నారు.లే ఔట్ క్రమబద్ధీకరణ 2020 పథకం పై తెలంగాణ ప్రభుత్వం గత నెలలో సవరణ జీఓ 28 తీసుకుని వచ్చిందని, ఎల్ఆర్ఎస్ కోసం పూర్తి ఫీజు తో పాటు ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రీబెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో క్రమబద్ధీకరణ పూర్తి కాని ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరగకుండా సబ్ రిజిస్టర్ లతో లింక్ చేశామని కలెక్టర్ తెలిపారు. ఎల్ఆర్ఎస్



ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని అన్నారు .ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న సంబంధిత కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్ద నివృత్తి చేయడం జరుగుతుందని అన్నారు. నీటి పారుదల శాఖ, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో పని చేసి పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 13 గ్రామీణ మండలాల్లో పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసి మొత్తం 1919 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని, ఈ ఇండ్ల నిర్మాణానికి మార్కింగ్ జియో ట్యాగింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారులతో అధికారులు చర్చించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని, నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణ పనులలోనే వివిధ దశలలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం నిధులు విడుదల అవుతాయని అన్నారు.జిల్లాలోని మిగిలిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా తయారుచేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణచందర్ రావు ,ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సిఈఓ నరేందర్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన తాళ్లసింగారం గ్రామ రైతులు

**చౌటుప్పల్,మార్చి 11, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తాళ్లసింగారం గ్రామ రైతులు మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. తాళ్లసింగారం గ్రామంలోని గండి కుంట దీవి చెరువుకు పిల్లాయిపల్లి కాలువ ద్వారా తమ ఊరి గండి కుంట దీవి చెరువు వరకు పిల్ల కాలువ ద్వారా నీరు రావడానికి చాలా కష్టపడి రైతులు తీసుకురావడం జరిగిందని, పిల్ల కాలువ ద్వారా వచ్చిన నీరు గండి కుంట దీవి చెరువు నిండిన తర్వాత అలుగు ద్వారా వచ్చిన నీటిని పంట పొలాలకు రైతులు వాడుకుంటున్నారని కానీ కొంతమంది భూములు లేనివారు రైతులకు అడ్డుపడుతూ వ్యతిరేకిస్తున్నారని, రైతుల అభిప్రాయం ప్రకారం కాలువను పునర్నిర్మాణం చేసి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కు అందజేసిన వినతి వినతిపత్రంలో తెలియజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బొంగు మల్లేష్, కోతి శ్రీనివాసరెడ్డి, గుత్తా శ్రీధర్ రెడ్డి, సుర్వి పెద్ద రామచంద్రయ్య, గోపగోని వెంకటేష్, కోతి రాంరెడ్డి, సుర్వి సత్యనారాయణ బొంగు వెంకటయ్య, బొంగు రాములు, బత్తుల యాదయ్య, నల్ల గణేష్, నల్ల సాంబయ్య, నల్ల అంజయ్య, నల్ల నరసింహ, కొలను జగదీష్, కంచరకుంట్ల భూపాల్ రెడ్డి, సుంకరబోయిన రామదాసు, బత్తుల శంకరయ్య, మెండే మల్లేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతో అందం..ఆహ్లాదం...!

## నవాబ్ పేట్ ఎస్సై కే.అరుణ్ కుమార్ గౌడ్...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పోలీస్‌స్టేషన్‌లో మొక్కలను సంరక్షించి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని నవాబ్ పేట్ ఎస్సై కే.అరుణ్ కుమార్ గౌడ్ అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల ఎస్సై కే.అరుణ్ కుమార్ గౌడ్ క్రైమ్ మిర్రర్ తెలుగు దిన పత్రికతో మాట్లాడుతూ పచ్చదనంతో మానసిక ప్రశాంతత ఉంటుందని,ఒత్తిడి జయించి సిబ్బంది సైతం తమ విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తారని చెప్పారు.మొక్కలు వృక్షాలు కావడంతో మండు వేసవిలో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలకు చల్లని మీడనిస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కల పెంపకంతో అందం,ఆహ్లాదాన్నిస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాలని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నేత కృష్ణయ్య కు ఘన నివాళి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్, మార్చి 11, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్నో ఏళ్లుగా అటెండర్ గా విధులు నిర్వహించిన కృష్ణయ్య అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎండి సలీమ్ పాషా

## ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : హాజరైన మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు విరహత్ అలీ,రామ్ నారాయణ,శ్రీకాంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి సలీమ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శంకర్ పల్లి మండలం పొద్ద టూర్ గ్రామ పరిధిలో గల ప్రగతి రిసార్ట్స్ లో టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మహాసభలు అట్టహాసంగా జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎండి సలీమ్ పాషా ఎన్నికయ్యారు.2000 సంవత్సరం నుండి వార్త,నమస్తే తెలంగాణ,సూర్యపత్రికలలో రిపోర్టర్ గా పనిచేసి ప్రస్తుతం మన తెలంగాణ పత్రికలో స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు.యూనియన్ లో రాష్ట్ర,జాతీయ కౌన్సిల్ సభ్యునిగా,సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యునిగా పనిచేశారు.ఉస్మానియా యూనివర్సిటీ నుండి బీకాం,బీసీజే,ఎల్ ఎల్ బి,ఎల్ఎల్ఎం,కాకతీయ యూనివర్సిటీ నుండి ఎంసిజే పూర్తి చేసిన సలీమ్ పాషా విద్యార్థి ఉద్యమ నేతగా, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. వైజ్ మెన్ లాంటి స్వచ్ఛంద సంస్థలలో సైతం సెంట్రల్ ఇండియా రీజన్ లో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉండటంతో సలీమ్ ను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తా.....సలీమ్ పాషా**

తనను రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్,ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారికి, మాజీ అధ్యక్షులు



దేవులపల్లి అమర్ గారికి,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి గారికి,రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ గారికి,ప్రధాన కార్యదర్శి రాం నారాయణ గారికి,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి గార్లకు ధన్యవాదాలు తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికవ్వటానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తూ,వారి సమస్యల%ట% పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

**అభినందనల వెల్లువ**

జిల్లా యూనియన్ నూతన అధ్యక్షుడిగా సలీమ్ పాషా ఎన్నిక పట్ల జిల్లాలోని పలు నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ ల తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఎల్ బి నగర్,మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్,కల్వకుర్తి నియోజకవర్గాల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు యాదయ్య, శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి మల్లికార్జున్,జిలానీలు శుభాకాంక్షలు తెలిపారు.

# పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవెన్యూ డివిజన్ చేయాలి

## అవకాశమున్నచోట నూతన మండలాలను గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలి.

### రౌండ్ టేబుల్ సమావేశంలో టీజేఏసీ ప్రజాసంఘాల డిమాండ్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవెన్యూ డివిజన్ పరిగి నియోజకవర్గంలో నూతన మండలాలు, నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు చేయాలని టీజేఏసీ ప్రజాసంఘాల నాయకులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పరిగి పట్టణంలో మంగళవారం నూతన రెవెన్యూ డివిజన్ నూతన మండలాలు నూతన గ్రామ పంచాయతీల గురించి టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింద.రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఈ క్రింది తీర్మానాలను ఆమోదించి ప్రభుత్వం త్వరితగతిన తగు చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది పరిగి నియోజకవర్గాన్ని ప్రస్తుతం ఉన్న మండలాలలో పరిపాలనా సౌలభ్యం కోసం అవకాశం ఉన్న గ్రామాలతో నూతన మండలాల ఏర్పాటులో భాగంగా ప్రస్తుత పూడూరు మండలంలో కంకల్ నూతన మండలాన్ని, చౌడపూర్ మండలంలో ఉన్న మరికల్ గ్రామాన్ని నూతన మండలం గా, దోమ మండలంలో ఉన్న దాదాపూర్-దిర్సంపల్లి గ్రామాలను నూతన మండలాలుగా, గండ్వీడ్ మండలంలోని వెన్నచెడ్ గ్రామాన్ని నూతన మండలాలుగా అనువైన గ్రామాలతో ప్రజాభిప్రాయ సేకరణ మేరకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విన్నవించారు.అలాగే అవకాశం ఉన్న పూడూరు మండలంలోని మాటుగూడెం గ్రామాన్ని, పరిగి మండలంలోని బాబాపూర్ గ్రామాన్ని, దోమ మండలంలోని బడెంపల్లి పెద్ద తండా, ఊట్పల్లి పెద్ద తండా, గుండాల తండా,



హుస్సేనాయక్ తండా లను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజేఏసీ ప్రజా సంఘాల నాయకులు గోపాల్ రెడ్డి, పి గోవింద్ నాయక్, ఎం ఎస్ భాను ప్రకాష్, పి నర్సిములు, ఎం వెంకట్రాములు, ఎం రవీందర్, ఉప్పరి కృష్ణయ్య, మంగలి నారాయణ, రమేష్, ఏ కృష్ణయ్య, ఎం వెంకటేష్ , ఎమ్ రమేష్, వి పాండు,బి నర్సింలు, సి సత్యయ్య, పి మల్లేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.